సాక్షి 24|7

పెద్దపల్లి

గురువారం 24-8-2017



ప్రీ-క్వార్టర్ ఫైనల్‌కు క్యారమ్స్ పోటీలు

- జ్యోతినగర్ - వివరాలు 6లో▸

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి పర్యావరణ అనుమతుల కోసం బుధవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయసేకరణ కదన రంగంగా మారింది. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నిర్వాసితులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు హాజరయ్యారు.

-పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్/పెద్దపల్లిరూరల్



కుర్చీలు విసురుకుంటున్న ఇరువర్గాల నాయకులు, కార్యకర్తలు

ఘర్షణ



పోలీసులతో మాజీ మంత్రి శ్రీధర్‌బాబు వాగ్వాదం

- వివరాలు మెయిన్, 16లో▸

- 'కాళేశ్వరం' కదనరంగం
- ప్రజాభిప్రాయ సేకరణ రణరంగం
- టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల బాహాబాహి
- ఒకరిపై ఒకరు దాడి.. కేసులు నమోదు
- మాజీ మంత్రి శ్రీధర్‌బాబు అరెస్టు.. విడుదల

నేడే 'కేశోరాం' సమరం!

మొత్తం కార్మికుల ఓట్లు: 216
పోలింగ్ బూత్‌ల సంఖ్య: 1
పోలింగ్ సమయం: ఉదయం 5.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు
కౌంటింగ్ సమయం: మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ప్రారంభం

బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం పర్మినెంట్ కార్మిక సంఘం ఎన్నికలు గురువారం జరగనున్నాయి. ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

-పాలకుర్తి(రామగుండం)

- వివరాలు 16లో▸

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..

సెల్ఫీ తీసి పంపండి



రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి. విగ్రహంతోకలిసి సెల్ఫీ తీసి పంపండి

మీ పేరు, చిరునామా తప్పనిసరి.

ఎంపిక చేసిన ఫొటోలు ఆదివారం ప్రచురిస్తాం

వాట్సప్ చేయాల్సిన నంబర్

9948826740

ఓట్లు... పాట్లు...!

FOCUS ఫోకస్

తెలంగాణ గ్రామీణ బ్యాంకు

(ప్రభుత్వ రంగ బ్యాంకు)

రీజనల్ ఆఫీస్, కరీంనగర్. ఫోన్: 0878-2231570

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన ఖాతాదారులు మా శాఖలయందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణము పొంది గడువు తీరిన మీదట నోటీసులు పంపించినప్పటికీ సదరు ఋణములు తీర్చనందున బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములు తేది: 31-08-2017 (గురువారం) సా౹౹ 4:30 ని౹౹లకు సంబంధిత బ్యాంకు శాఖ ఆవరణలో వేలం వేసి అట్టి సొమ్మును వారి బకాయిలకు జమ చేసుకొనుటకు నిర్ణయించడమైనది. వేలంలో పాల్గొనదలచిన వారు రూ౹౹ 10,000/- ధరావత్తు చెల్లించి అడ్రస్‌ప్రూఫ్‌తో పాటలో పాల్గొనవచ్చును. ఏ కారణము చేతనైనా వేలం నిలిపివేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి సర్వాధికారము కలదు. వేలం తర్వాత అప్పు మిగిలి ఉన్నచో సదరు ఖాతాదారు నుండి చట్టప్రకారం రాబట్టుకోబడును. ఖాతాదారులు ఈ ప్రకటననే చివరి నోటీసుగా భావించగలరు.

క్ర.సం.	రుణగ్రహీత పేరు	గ్రామము	అకౌంట్ నెంబర్	గ్రాస్ వెయిట్
	బ్రాంచి: అల్లీపూర్, ఫోన్: 9491041842			
1.	ఏనుగు సుదర్శన్, తం: శంకర్‌రెడ్డి	ఆలూర్	79037662900	46.6
	బ్రాంచి: బండలింగాపూర్, ఫోన్: 9491041867			
2.	పోడేటి సత్తమ్మ, భ: సాయన్న	బండలింగాపూర్	7903643771	19.01
	బ్రాంచి: బస్వాపూర్, 9491041866			
3.	భద్రు బోనోతు, తం: వెంకట్	ఆరెపల్లి	79036781258	53
4.	వెంకవ్వ కనిశెట్టి, భ: వీరయ్య	సముద్రాల	79036781258	21.4
5.	రవి గుండ, తం: కొమురయ్య	సముద్రాల	79037033040	10
6.	లచ్చవ్వ, A S లక్ష్మి సనడి, భ: కనకయ్య	బస్వాపూర్	79037676990	32.3
7.	దుర్గయ్య మంద, తం: చిన్న బాలయ్య	పోరెడ్డిపల్లి	79037701076	25.2
8.	జ్యోతి ర్యాగటి, వెంకటయ్య	నాగసముద్రాల	79037842870	16.4
9.	రాజవ్వ పురుమల్ల, సత్తయ్య	సముద్రాల	79037866200	3.5
10.	రాజవ్వ బోయిని, మల్లయ్య పి.	పోరెడ్డిపల్లి	79037917020	10.6
11.	లావణ్య పుల్లూరి, శంకరయ్య	బస్వాపూర్	79037993986	20.6
12.	ఎల్లయ్య కుంచం, తం: ఐలయ్య	బస్వాపూర్	79038068153	20
13.	రవీందర్ రెడ్డి చింతనపల్లి, తం: లక్ష్మారెడ్డి	నాగసముద్రాల	79038168908	24.1
14.	పురుమల్ల లచ్చవ్వ, వెంకటయ్య	సముద్రాల	79037306633	73.6
	బ్రాంచి: చెంజర్ల, ఫోన్: 9491041815			
15.	శ్యామంతుల రవి, తం: చిన్ రాజయ్య	నిజాయితీగూడెం	79037587465	37.8
16.	గుమ్మడి తిరుపతి, తం: కనకయ్య	నిజాయితీగూడెం	79037606434	85.8
17.	బొల్ల కవిత, రాజు	చెంజర్ల	79037645930	52.2
18.	అంజయ్య బుడ్డుల, తం: పర్శరాములు	వన్నారం	79038061985	35
	బ్రాంచి: ఎలబోతారం, ఫోన్: 9491041822			
19.	రవీందర్‌రావు దామెర, తం: వెంకటయ్య	మారుతినగర్	79036765565	39.8
20.	దాడి తిరుపతి, తం: ఎల్లయ్య	రాయికల్/సైదాపూర్	79037830466	30.1
21.	శ్రీనివాస్ పుండ్ర, తం: తిరుపతిరెడ్డి	రాయికల్/సైదాపూర్	79037919492	11
22.	బత్తుల సుధాకర్, తం: కమలయ్య	బొమ్మకల్/సైదాపూర్	79038028631	89.6
	బ్రాంచి: గర్రెపల్లి, ఫోన్: 9491041834			
23.	కుర్రె కొమురమ్మ, భ: రాజయ్య	సాంబయ్యపల్లి	79031239015	20
	బ్రాంచి: గొల్లపల్లి, ఫోన్: 9491041805			
24.	పెంజర్ల శ్రీనివాస్, తం: బాలయ్య	గొల్లపల్లి	79036654548	76
25.	కొండ గోదావరి, ఫక్నాన్ గౌడ్	గొల్లపల్లి	79036820890	52.6
26.	వెంకవ్వ సంబు, భీరయ్య	తిమ్మాపూర్	79036923385	23.7
27.	చల్ల గోపాల్‌రెడ్డి, తం: తిరుపతిరెడ్డి	రాజన్నపేట్	79036929682	27.18
28.	సుజాత కత్తెరపాక, భిక్షపతి	గోరంటాల	79037190571	19.44
29.	రవి బాదావత్, తం: వచ్య	వీర్నపల్లి	79037580797	50
30.	భాగ్యలక్ష్మి మారోజు, బ్రహ్మాచారి	రాజన్నపేట్	79037628380	19.6
31.	సాలవ్వ మాలోతు, గోప్యానాయక్	మక్త్యానాయక్	79037721071	22.38
32.	లత పెండ్యాల, రాజిరెడి	గొల్లపల్లి	79037771974	28.29
33.	రాజశ్రీ గుగులోత్, భూక్యా బిక్యాన్	రాజన్నపేట్	79037812528	47.06
34.	కళ్యాణి వేముల, నర్సాగౌడ్	గుండారం	79037817220	36.75
35.	లక్ష్మి అందె, ఊషయ్య	గొల్లపల్లి	79037870227	30.74
36.	ఉషశ్రీ, భర్త: సత్యనారాయణ	తిమ్మాపూర్	79037873433	19.4
37.	సోజి, భ: శంకర్ దరవ	రాజన్నపేట్	79038099114	35.5
38.	సౌమ్య రెడ్డి సిహెచ్., మహేందర్‌కుమార్	ఎల్లమ్మగుడి	79038119610	35.68
	బ్రాంచి: గోపాల్‌రావుపేట్, ఫోన్: 8332988022			
39.	పీచు శ్రీపాల్‌రెడ్డి, తం: రామిరెడ్డి	గోపాల్‌రావుపేట్	79036577560	44.7
40.	పీచు రామక్రిష్ణారెడ్డి, తం: రాంరెడ్డి	గోపాల్‌రావుపేట్	79037089469	93.3
	బ్రాంచి: గూడెం, ఫోన్: 9491041837			
41.	కొండె బాల్‌రెడ్డి, తం: అంజిరెడ్డి	బండలింగంపల్లి	79037696917	35
	బ్రాంచి: హుస్నాబాద్, ఫోన్: 9491041839			
42.	ముడావత్ పప్య, రూప్‌సింగ్	గండిపల్లి	79037039597	39.5
43.	జ్యోతి భూక్య, కనకయ్య	సోమాజిగూడ	79037488067	18
44.	ముడావత్ పప్య, రూప్‌సింగ్	మంజ్యానాయక్	79037619546	30.5
	బ్రాంచి: ఇబ్రహీంపట్నం, ఫోన్: 8332988015			
45.	ముద్దం భాగ్య, భ: చిన్న నర్సయ్య	ఇబ్రహీంపట్నం	79036321109	33.12
46.	నేమూరి వనిత, భ: నవీన్	ఇబ్రహీంపట్నం	79036747987	9.95
	బ్రాంచి: జగిత్యాల, ఫోన్: 9491041850			
47.	మహబూబి అబ్దుల్, భ: కరీం	దూదేకులవాడ	79037468131	12.64
48.	శ్రీనివాస్ రాచకొండ, తం: భూమయ్య	కెల్లెడ	79037880225	17.46
49.	జోగినిపల్లి హరిక్రిష్ణ, తం: రామారావు	కెల్లెడ	79038184067	105.95
50.	శ్రీనివాస్ సంగెం, తం: మల్లేశం	విద్యానగర్	79038193661	78.54
	బ్రాంచి: కమలాపూర్, ఫోన్: 8332988041			
51.	చేరాల రమాదేవి, భ: రవీందర్	కమలాపూర్	79036721174	15.6
52.	నరిగె రాజ్‌కుమార్, తం: కొమురయ్య	గూడూర్	79037021284	24
53.	కొండ మొగిలి, తం: కొమురయ్య	కమలాపూర్	79037056669	56.2
54.	బాబు పిడిశెట్టి, తం: రాజమలు	శంభునిపల్లి	79037140847	25.1
55.	గుట్టు భాగ్యలక్ష్మి, శంకరయ్య	వంగపల్లి	79037655110	71.9
56.	పిల్లల రాజు, తం: చంద్రమౌళి	గూడూరు	79037852991	23.85
57.	శ్రీనివాస్ కందుర్ల, తం: లచ్చయ్య	దేశరాజ్‌పల్లి	79037878793	60.15
58.	పిడిశెట్టి రమేశ్, తం: మొగిలి	శంభునిపల్లి	79037950352	33.1
59.	నూనె మహేందర్, తం: ఐలయ్య	కమలాపూర్	79038136691	12.4
	బ్రాంచి: కోహెడ, ఫోన్: 9491041828			
60.	మూల అంజలీదేవి, ప్రభాకర్‌రెడ్డి	తీగలకుంటపల్లి	79037141353	23.3
61.	బద్దం నిర్మల, భర్త: శ్రీనివాసరెడ్డి	వింజపల్లి	79037860300	22.8
	బ్రాంచి: కోతులనడుమ,			
62.	తూర్పాటి అనిల్, తం: శ్రీను	ఎల్కతుర్తి	79035968099	4.3
63.	అల్లం భాగ్యమ్మ, భర్త: మల్లయ్య	ఎల్కతుర్తి	79036318437	37.7
64.	రాజోజు రమాదేవి, భర్త: రమేశ్	ఎల్కతుర్తి	79036382628	4.8
65.	చంద్రమౌళి,	వల్బాపూర్	79036393797	19.5
66.	కల్పన అంబాల	వల్బాపూర్	79036521255	11.6
67.	కంద్రాతి సరిత, సంపత్	ఎల్కతుర్తి	79036600524	62.1
68.	రాజయ్య శనిగరపు, తం: లింగయ్య	ఎల్కతుర్తి	79036694808	3.1
69.	సోనబోయిన కవిత, భ: భిక్షపతి	గోపాల్‌పూర్	79036958002	32.6
70.	ఠాకూర్ సుమలత, భ: రాజేందర్‌సింగ్	దామెర	79037073210	23.7
71.	మేకల రవీందర్, తం: రాజయ్య	సూరారం	79037289811	20.7
72.	షేక్ సఖీన భీ, భ: షేక్ పాషామియా	దండేపల్లి	79037584293	13.7
73.	బసబత్తిని రాజరమేశ్, తం: లింగయ్య	కోతులనడుమ	79037728055	83
74.	ఐలుకొమురయ్య కట్కూరి, తం: బక్క కొమురయ్య	దండెపల్లి	79037777546	16.5
75.	మాచర్ల తిరుపతి, తం: దశరథం	దండేపల్లి	79037869450	11.4
76.	కొమ్మిడి రమణారెడ్డి, తం: వెంకటరెడ్డి	ఎల్కతుర్తి	79037976596	45.1
77.	కట్కూరి మల్లయ్య, తం: కొమురయ్య	వల్బాపూర్	79037990725	55.2
78.	పోశాల రవీందర్, తం: రామకిష్టం	కోతులనడుమ	79038020529	67.4
79.	బోయినిపల్లి రజిత, దేవేందర్‌రావు	కోతులనడుమ	79038019172	59.3
80.	రావుల శ్రీకాంత్, తం: కుమారస్వామి	కోతులనడుమ	79038120046	11.11
81.	సుధాకర్‌రావు పోలాటి, తం: కిషన్‌రావు	సూరారం	79038133099	57.9
82.	వెంకటస్వామి నర్లగిరి, తం: మల్లేశం	వీరనారాణపూర్	79038145039	15
83.	వేణుగోపాల్‌రావు బోయినిపల్లి, తం: లింగారావు	గోపాల్‌పూర్	79038152320	18.6
84.	పెద్ది మాధవి, భ: రామక్రిష్ణారెడ్డి	జగన్నాథపూర్	79038160012	18.5
85.	సారయ్య సబ్బు, తం: చంద్రయ్య	బావుపేట్	79038167245	31.1
86.	సత్యనారాయణ బోయినిపల్లి, తం: కనకారావు	గోపాల్‌పూర్	79038189383	30.4
87.	వినయ్‌కుమార్ బత్తిని, తం: శరభయ్య	బావుపేట్	79038197009	45.7
	బ్రాంచి: లక్ష్మీపూర్, ఫోన్: 9491041831			
88.	కారు పోశయ్య, తం: బక్కయ్య	నందిపెల్లి	79036946212	71.7
89.	చిర్ర రాజలింగు, తం: బక్కయ్య	లక్ష్మీపూర్	79037870679	60.9
	బ్రాంచి: లింగన్నపేట్, ఫోన్: 9491041810			
90.	సుద్దాల లక్ష్మి, భ: మహేశ్	గంభీరావుపేట్	79036820685	18.2
91.	మోతె మణెవ్వ, భ: ఎల్లయ్య	లింగన్నపేట్	79036929558	12
92.	చీకోటి దేవవ్వ, భ: బాలమల్లయ్య	గంభీరావుపేట్	79037365555	22.9
93.	ఎడబోయిన ఎల్లరాజు, తం: లింగం	కొల్లమడ్డి	79038102367	8.5
	బ్రాంచి: మల్యాల్, ఫోన్: 9491041878			
94.	బండారి నవ్య, తం: లచ్చన్న	తక్కల్లపల్లి	79037259194	49.35
	బ్రాంచి: మన్నెగూడెం, ఫోన్: 9491041880			
95.	పల్లి లక్ష్మి, నర్సయ్య,	దేశాయిపేట్	79037234408	23.5
96.	గంగు, తం: పెద్దభూమయ్య	లింగంపేట్	79037675396	44.5
97.	మారు లింగారెడ్డి, తం: పెద్దిరాజం	దేశాయిపేట్	79037715137	23.9
98.	పిడుగు రాధ, భ: రాజారెడ్డి	బొమ్మెన	79037718693	23.1
99.	సొన్న ఎల్లవ్వ, భ: లింగం	మన్నెగూడెం	79037737194	22.4
100.	దుంపాల మనోజ్, తం: స్వామిరెడ్డి	మన్నెగూడెం	79037780752	72
101.	నలువాల వెంకటేశ్, తం: బుచ్చిరాజం	దమ్మపేట్	79037854239	34.48
102.	పాలక రాధ, అశోక	లింగంపేట్	79037856485	31
103.	పానుగంటి సహదేవ్, తం: నర్సయ్య	కోల్వకోట	79037873932	5.8
104.	మారు జనార్ధన్‌రెడ్డి, తం: రాములు	దేశాయిపేట్	79037890142	14.5
105.	ఏనుగు లావణ్య, అంజయ్య	లింగంపేట్	79037915216	40
106.	దుంపాల గంగవ్వ, మోహన్‌రెడ్డి	మన్నెగూడెం	79037947599	35
107.	బండెల దేవక్క, రాజారాం	లింగంపేట్	79037999503	17.5
108.	బొల్లోజు పుష్ప, లింగయ్య	మన్నెగూడెం	79038057935	19.3
109.	జవ్వాజి కళావతి, లచ్చయ్య	లింగంపేట్	79038104126	15.3
110.	కోన్‌రెడ్డి గంగారెడ్డి, తం: సాయబ్	బొమ్మెన	79038117498	27.4
	బ్రాంచి: నేరెళ్ల, ఫోన్: 9491041827			
111.	మర్రిపెల్లి రవీందర్‌రెడ్డి, తం: ఆదిరెడ్డి	గోపులాపూర్	79036522282	31.10
112.	పాల సాంబేష్, తం: దుబ్బయ్య	నేరెళ్ల	79036953478	46.50
113.	పారుమల్ల లక్ష్మి, భ: శంకరయ్య	బుగ్గారం	79036993273	29.30
114.	కడవేని రమేశ్, గంగన్న	బుగ్గారం	79037052406	34.00
115.	లక్కం సంతోష్‌కుమార్, తం: మల్లయ్య	వేల్గొండ	79037211152	22.70
116.	కడవేని మల్లయ్య, తం: భీమయ్య	బుగ్గారం	79037288943	48.10
117.	ఐత రాజయ్య, తం: మల్లయ్య	నేరెళ్ల	79037654831	28.80
118.	కోల అమృతమ్మ, భ: రాజన్న	నేరెళ్ల	79037698109	37.50
119.	ఎంకూస్ రెడ్డి, తం: గంగన్న	తుమ్మెనపల్లి	79038070183	34.00
120.	ఆడెపు రాధ, తం: లక్ష్మీరాజం,	నేరెళ్ల	79038080216	11.20
121.	ఆరె లక్ష్మి, భర్త: రవి	నేరెళ్ల	79038140052	23.70
	బ్రాంచి: రాయికల్, ఫోన్: 9491041876			
122.	శివ గొడిశాల, తం: నగేశ్	ఒడ్డెలింగాపూర్	79036882177	6.06
123.	రుక్కమ్మ భూక్య, భ: భీక్యానాయక్	విస్టాపూర్	79037849717	11.75
	బ్రాంచి: రాంనగర్, ఫోన్: 9491041855			
124.	వట్టె శ్రీనివాస్, తం: మల్లేశ్	తీగలగుట్టపల్లి	79036772027	26.80
125.	తీగల విజయ్ భాస్కర్, తం: లక్ష్మీరాజం	రాంనగర్	79036815847	94.50
126.	నునుగొండ సత్తయ్య, తం: చంద్రయ్య	కమాన్‌పూర్	79036853688	47.00
127.	పెరుక కరుణాకర్, తం: రాయమల్లు	ఆసీఫ్‌నగర్	79037086275	27.00
128.	పెద్ది రమేశ్, తం: లింగయ్య	రాంనగర్	79037232376	35.60
129.	భీర్ల అనిత, తం: భీరయ్య	జ్యోతినగర్	79037928145	37.67
	బ్రాంచి: రేకుర్తి, ఫోన్: 9491041869			
130.	దయాకర్‌రావు భైరినేని, తం: నర్సింగరావు	విద్యానగర్	79037031576	14.50
131.	శ్రీనివాస్ నాంపల్లి, తం: లక్ష్మీనర్సయ్య	సూర్యనగర్	79038195921	49.00
	బ్రాంచి: శనిగరం, ఫోన్: 9491041806			
132.	రాజు బెజ్జంకి, తం: రాజయ్య	శనిగరం	79036413455	14.40
133.	రాజవ్వ బెజ్జంకి, తం: చంద్రయ్య	గుండారెడ్డిపల్లి	79037813757	14.7
134.	సాయిక్రిష్ణ కొట్టె, తం: రాజయ్య,	శనిగరం	79037872407	21.9
	బ్రాంచి: సిరిసిల్ల, ఫోన్: 9491041862			
135.	మోహన్ మేర్గు, తం: గోపాల్	నెహ్రూనగర్, సిరిసిల్ల	79037807969	50.6
	బ్రాంచి: తాండ్రియాల్, ఫోన్: 9491041872			
136.	సుజాత తోకల, నరేశ్	తాండ్రియాల్	79037436562	17.60
137.	వెంకటి ఇజపు, తం: చిన్న వెంకటి	తాండ్రియాల్	79037888292	19.80
	బ్రాంచి: ఎల్లారెడ్డిపేట్, ఫోన్: 8332988053			
138.	శాడ లక్ష్మి, భర్త: నర్సారెడ్డి	వాన్‌పల్లి	79037832894	
139.	మహ్మద్ సర్ఫొద్దీన్, తం: ఖాసీం	దూమాల	79037865717	

1) వేలం పాటలో పాల్గొనువారు ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఓటరు ఐ.డి., ఆధార్, రేషన్ కార్డు) కలిగి ఉండవలెను.

2) వేలంలో పాట గెలిచినవారు మొత్తం సొమ్మును వెంటనే చెల్లించవలయును.

గమనిక: ఖాతాదారు బ్యాంకుకు బకాయిపడిన మొత్తాన్ని ఇతర ఖర్చులతో సహా వేలం తేది ముందుగా చెల్లించి వారి ఆభరణలను పొందవచ్చును.

సం/- అధీకృత అధికారి, రీజనల్ ఆఫీస్, కరీంనగర్

మూడు కిలోల గంజాయి పట్టివేత

చిన్నచిన్న ప్యాకెట్లు చేసి అమ్మకం

- ఒక్కో ప్యాకెట్ ధర రూ.100
- నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు



నిందితుడిని అరెస్ట్ చూపిస్తున్న సీఐ జి.కృష్ణ

కోల్‌సిటీ: జల్సాలకు డబ్బులు సరిపోక పోవడంతో గంజాయిదందాను ఎంచుకున్నాడో యువకుడు. చిన్నచిన్న ప్యాకెట్లలో గంజాయి నింపి ఒక్కో ప్యాకెట్‌ను రూ.100 చొప్పున విక్రయిస్తున్న నిందితుడిని వన్‌టౌన్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని సీఐ జి.కృష్ణ అరెస్ట్ చూపించారు. సీఐ కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లాకేంద్రంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన బందం సిల్వ ఆటోడ్రైవర్. కొంతకాలంగా జల్సాలకు అలవాటుపడ్డాడు. డబ్బులు సరిపోకపోవడంతో గంజాయి విక్రయంపై మళ్లాడు. వరంగల్‌లో రూ.4వేలు వెచ్చించి కిలో గంజాయి తీసుకువచ్చి చిన్నచిన్న ప్యాకెట్లలో నింపి ఒక్కోప్యాకెట్‌ను రూ.100 చొప్పున మంచిర్యాల, గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. ఎప్పటిలాగే వరంగల్ వెళ్లి రూ.12 వేలకు మూడుకిలోల గంజాయి కొన్నాడు. దానిని గోదావరిఖనిలో విక్రయించేందుకు వస్తూ.. గంగానగర్‌లో అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో గోదావరిఖని వన్‌టౌన్ సీఐ జి.కృష్ణ పట్టుకున్నారు. నిందితుడి నుంచి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నాగరాజు మృతదేహం

వీణవంక(హుజూరాబాద్): మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల నాగరాజు(27) వరంగల్ జిల్లా హన్మకొండలోని కేయూ గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం నాగరాజు హన్మకొండలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో బైక్‌పై వెళ్తుండగా కేయూ సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్‌చౌర్యం కేసులో ఒకరి అరెస్టు

కొత్తపల్లి(కరీంనగర్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన పల్లె శ్రీనివాస్ (36)ను విద్యుత్‌చౌర్యం కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టిఎస్‌ఎన్‌పిడిసిఎల్/ట్రాన్స్‌కో కరీంనగర్ సర్కిల్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్ తెలిపారు. నిందితుడు ఇంటికి మీటరు అమర్చుకోకుండా విద్యుత్‌ను అక్రమంగా వినియోగిస్తుండగా విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి ఎస్సైలు బి.పర్శరాములు, పివి చారి, కానిస్టేబల్ రాజులు పట్టుకున్నట్లు చెప్పారు.

లైంగికదాడికి పాల్పడిన వ్యక్తికి ఏడేళ్ల జైలు

సిరిసిల్లక్రైం: జిల్లాలోని ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన అల్లెపు రాజుకు ఏడేళ్ల జైలుశిక్ష విధిస్తూ కరీంనగర్ ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి వెంకటలలితపద్మశివజ్యోతి తీర్పు చెప్పారని జిల్లా పోలీసులు తెలిపారు. పెద్దలింగాపూర్ శివారులో 2009లో రాజు ఓ యువతిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. అప్పటి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా.. సిరిసిల్ల సబ్‌కోర్టు ఏడేళ్ల శిక్షను ఖరారు చేసింది. అయితే ఆ తీర్పును సవాలు చేస్తూ రాజు కరీంనగర్ జిల్లాకోర్టును ఆశ్రయించాడు. ఐదేళ్ల అనంతరం విచారణకు వచ్చిన ఈ కేసులో రాజుపై నేరం రుజువుకావడంతో సిరిసిల్ల సబ్‌కోర్టు తీర్పును సమర్థిస్తూ.. కరీంనగర్ ఫ్యామిలీకోర్టు న్యాయమూర్తి శిక్షను ఖరారు చేశారు.

డీజీపీని కలిసిన గల్ఫ్ బాధితులు

- నిజామాబాద్ జిల్లా గల్ఫ్ ఏజెంట్‌పై ఫిర్యాదు
- న్యాయం చేయాలని కోనరావుపేట వాసులమొర



హైదరాబాద్‌లో బాధితులతో మాట్లాడుతున్న బసంత్‌రెడ్డి

సిరిసిల్లరూరల్: జిల్లాకు చెందిన ఐదుగురు గల్ఫ్ బాధితులు రాష్ట్ర డీజీపీ అనురాగ్‌శర్మను హైదరాబాద్‌లో కలసి వినతిపత్రం సమర్పించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రమీల అనే గల్ఫ్ నకిలీ ఏజెంట్ తమను విదేశాలకు పంపిస్తానని చెప్పి రూ.75వేల చొప్పున తీసుకుందని, తీరా విదేశాలకు పంపకుండా.. డబ్బులు ఇవ్వకుండా వేధిస్తోందని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. జిల్లాలోని కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన వంగపల్లి భూపతి, కిషన్, రావులపల్లి మల్లారెడ్డి, పోగుల గణేష్, గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్‌కు చెందిన చిలివేరి నవీన్ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కల్లెపల్లికి చెందిన గొల్లపల్లి పవన్ డీజీపీని కలిసి పరిస్థితిని వివరించారు. తాము మోసపోయిన విషయాన్ని ఆగస్టు 19న కోనరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి ఇంతవరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని పేర్కొన్నారు. గల్ఫ్ బాధితులకు గల్ఫ్ తెలంగాణ వేల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్కూరి బసంత్ రెడ్డి అండగా నిలిచారు. డీజీపీని కలిసి గల్ఫ్ ఏజెంట్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరారు.

మెరుగుపెడతామని బంగారం అపహరణ

మత్తుమందు చల్లి చోరీ



బాధితురాలు మణెమ్మ

అల్గునూర్(మానకొండూర్): బంగారానికి మెరుగుపెడతామని వచ్చి మూడు తులాల బంగారం అపహరించుకుపోయిన సంఘటన తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో బుధవారం జరిగింది. ఎల్ఎండీ ఎస్సై కృష్ణారెడ్డి కథనం ప్రకారం.. కొత్తపల్లికి చెందిన ఇనుకొండ మణెమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చారు. బంగారు నగలకు మెరుగుపెడతామని నమ్మించారు. తమ వెంట తెచ్చుకున్న ఓ ఆభరణానికి మెరుగుపెట్టి చూపించారు. దీంతో నమ్మిన మణెమ్మ తన ఒంటిపై ఉన్న చెవుల కమ్మలు, పుస్తెలతాడు తీసి ఇచ్చింది. మెరుగుపెడుతున్నట్లు నటించిన ఇద్దరూ కాసేపటికి మణెమ్మపై మత్తుమద్దు చల్లారు. ఆమె స్పృహ కోల్పోగానే నగలతో ఉడాయించారు. కాసేపటికి తేరుకున్న బాధితురాలు లబోదిబోమంది. చుట్టుపక్కలవారికి విషయం చెప్పగా.. వారు ఎల్ఎండీ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై కృష్ణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలితో మాట్లాడారు. గుర్తుతెలియని వ్యక్తుల గురించి ఆరా తీశారు. మెరుగు పెట్టేందుకు వచ్చినవారు ఆరడుగుల ఎత్తు ఉన్నారని, ద్విచక్రవాహనంపై వచ్చారని బాధితురాలు తెలిపింది. ఒకరు తెలుపురంగు చొక్కా, ఎరుపు రంగు ప్యాంటు, మరో వ్యక్తి నీలిరంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నారని వివరించింది. ఇద్దరూ తెలుగు సరిగా మాట్లాడలేదని చెప్పింది. వివరాలు నమోదు చేసుకున్న ఎస్సై ఆనవాళ్ల ఆధారంగా నిందితుల కోసం గాలింపు చేపట్టారు. తిమ్మాపూర్, నుస్తులాపూర్, కొత్తపల్లిలోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికుడి మృతి



నారాయణ మృతదేహం

రామగుండం: చెన్నై నుంచి అహ్మదాబాద్ వైపు వెళ్తున్న నవజీవన్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఓ ప్రయాణికుడు మృతిచెందాడు. జీఆర్పీ ఔట్‌పోస్టు ఇన్‌చార్జి కేదారి కథనం ప్రకారం.. గుజరాత్ రాష్ట్రంలోని వడోదరాకు చెందిన నారాయణ అయ్యార్(50) చెన్నై నుంచి వడోదరాకు నవజీవన్ ఏసీ బోగీలో ప్రయాణిస్తున్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న అతడు బాత్రూమ్‌కు వెళ్లి.. అందులోనే పడిపోయాడు. తోటి ప్రయాణికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం చేరవేశారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో రైలుకు హాల్టింగ్ లేకపోయినా.. రామగుండం రైల్వే మెడికల్ ఆఫీసర్‌తోపాటు ఇతర వైద్య సిబ్బందిని ప్లాట్‌ఫారంపై సిద్ధంగా ఉంచారు. రైలు ప్లాట్‌ఫారంపైకి రాగానే నారాయణ అయ్యార్‌ను వైద్య సేవల నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య చిత్ర, కూతురు ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఇద్దరు దొంగలపై పీడీ యాక్ట్



పీడీయాక్ట్ ఉత్తర్వులు అందిస్తున్న పోలీసులు

కరీంనగర్ క్రైం: వ్యవసాయ మోటార్లను చోరీచేస్తూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన సూరం తిరుపతిరెడ్డి(50), దయ్యాల సంపత్(45)పై పీడీ యాక్ట్ అమలు చేస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సూరం తిరుపతిరెడ్డి, దయ్యాల సంపత్ కలిసి జల్సాలకు అలవాటుపడి రైతుల మోటార్లను చోరీ చేస్తున్నారు. ఇప్పటివరకు తిమ్మాపూర్, మానకొండూరు, కేశవపట్నం మండలాల్లో 20 మోటార్లు దొంగిలించారు. వాటిని తక్కువ ధరకు అమ్ముకున్నారు. ఇలాంటి సంఘటనల్లో వీరిపై 16 కేసులు నమోదయ్యాయి. గతనెల వీరిని తిమ్మాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ గ్రామీణ ప్రాంతాల రైతులకు తీవ్ర నష్టం కల్గిస్తుండడంతో వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తున్నామని కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పీడీ యాక్ట్ ఉత్తర్వులను జిల్లా జైలులో ఉన్న తిరుపతిరెడ్డి, సంపత్‌కు జైలు సూపరింటెండెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ సీఐ కరుణాకర్ అందజేశారు. నిందితులను వరంగల్ సెంట్రల్ జైలుకు తరలించారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య

రాయికల్(జగిత్యాల): అనారోగ్యంతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయికల్ మండలం భూపతిపూర్‌లో బుధవారం జరిగింది. ఎస్సై శివకృష్ణ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అమర గొండ గంగరాజం (48) భార్య ఐదేళ్లక్రితం చనిపోయింది. అప్పటి నుంచి ఒంటరిగా జీవిస్తున్నాడు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని చనిపోయాడు. గంగరాజంకు ఓ కుమారుడున్నాడు. మృతుడి తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సారంగాపూర్‌లో వృద్ధుడు..



లస్మయ్య (ఫైల్)

సారంగాపూర్(జగిత్యాల): అనారోగ్యంతో మండలంలోని పోతారం శివారు గణేష్‌పల్లికి చెందిన గొగుల పెద్ద లస్మయ్య (70) ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌హెచ్‌వో బేగ్ కథనం ప్రకారం.. లస్మయ్య కొన్నాళ్లుగా మోకాళ్లు, కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మందులు వాడినా నయం కాలేదు. దీంతో మంగళవారం క్రిమిసంహారక మందు తాగాడు. కుమారుడు లక్ష్మణ్ గమనించి జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించాడు. అక్కడి వైద్యులు ప్రయత్నించినా ఫలితంలేదు. మృతుడికి నలుగురు కుమారులు, కూతురు సంతానం. మృతుడి భార్య వెంకవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని బేగ్ తెలిపారు.

రూ.2 కోట్లతో వ్యాపారి పరారీ!

- వారం రోజులుగా ఇల్లుకు తాళం
- ఆందోళనలో బాధితులు

జగిత్యాల క్రైం: జిల్లా కేంద్రానికి చెందిన చిట్టీల వ్యాపారి రూ.2 కోట్లతో ఉడాయించాడు. జగిత్యాలలోని పురాణిపేటలో నివాసముంటున్న జిల్లా రాకేశ్ కొత్తబస్టాండ్ ప్రాంతంలో బట్టల షాపు నిర్వహిస్తుంటాడు. వ్యాపారంతోపాటు చిట్టీలు నడుపుతున్నాడు. నమ్మకంగా ఉండడంతో పలువురు అతడివద్ద చిట్టీలు వేశారు. ఈ క్రమంలో వారంరోజులుగా ఇల్లుకు తాళం వేసి ఉంది. అనుమానం వచ్చిన బాధితులు అతని ఫోన్‌కు కాల్‌చేయగా స్విచ్ఛాఫ్ అని వస్తోంది. దీంతో బుధవారం సుమారు 14 మంది బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాకేశ్‌కు గతంలో వాణీనగర్‌లో సొంత ఇల్లు ఉండేది. దానిని విక్రయించి పురాణిపేటలో అద్దెకుంటున్నాడు. ఎస్పీ అనంతశర్మ జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. నిందితుని కుటుంబం సెల్‌నంబర్లతోపాటు వారి వివరాలు సేకరించి నిఘా పెంచాలని పోలీసులను ఆదేశించారు. బాధితులంతా నిందితుల వ్యాపార లావాదేవీలు తదితర వివరాలను అందించాలని కోరారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లలో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు/కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

35.8°/23.8°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బొట బంగారు బొట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం, గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు – 5 ఖాళీ ఉన్నాం

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాం
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాం
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాం
గురువారం ప్రత్యేక సేవ – తిరుప్పావడ



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి 7 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	05	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	36	750
నందీశ్వర సాధారణ	32	350
రాజేశ్వరపురం ఏసీ	02	750
రాజేశ్వరపురం సాధారాణ	08	350
లక్ష్మీగణపతి	29	250
పార్వతీపురం	38	200
శివపురం	48	150
శంకరపురం	55	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.
వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి :	80	బోన్‌లెస్ :	350
చికెన్ :	120	మటన్ కిలో :	500
స్కిన్‌లెస్ :	160		- కరీంనగర్



వానపాములతోనే నేలకు బలం

Padi-Panta

జగిత్యాలఅగ్రికల్చర్: భూమిలో పుట్టి పెరిగే వానపాములు మనం పంటలు పండించే భూమికి గుండె కాయ వంటివి. చాలామంది రైతులు వానపాములే కదా అని తేలికగా తీసుకుంటారు. రైతులకు వానపాములు చేసే మేలు అంతాఇంతా కాదంటున్నారు వ్యవసాయ శాస్త్రవేత్తలు. వానపాముల చేసే లాభాలపై జగిత్యాల వ్యవసాయ శాఖ ఏడీఏ రాజేశ్వర్ వివరించారు.



రాజేశ్వర్

మట్టి సారవంతం

వానపాములు 24 గంటలు మట్టిని సారవంతం చేస్తాయి. ద్రవాలను స్రవించడం ద్వారా, విసర్జితాల ద్వారా మట్టిని గుల్లబరుస్తాయి. నేల అడుగు నుంచి పోషకాలను పైకి తెచ్చి మొక్కల వేళ్లకు అందిస్తాయి. మట్టిని, ఇసుకను తింటూ భూసారాన్ని పెంచుతాయి. మట్టిని 15 అడుగుల లోతు వరకు వెళ్లి, పైకి తెస్తూ, 15 ఏళ్లపాటు విరామం లేకుండా పని చేస్తూనే ఉంటాయి. మన భూముల్లో 300 రకాల దేశవాళీ భూములున్నాయి. రసాయన ఎరువుల వినియోగంతో కొన్ని వానపాముల రకాల క్షీణించాయి. ఒక జత వానపాములు ఒక ఈతలో 6 నుంచి 8 పిల్లలు పెడతాయి. ప్రతి ఏడాదికి ఒకటి నుంచి ఆరుసార్లు పిల్లలు కంటాయి.

80 టన్నుల మట్టి..

ఒక దేశవాళీ వానపాము ఏడాదికి 400 గ్రాముల పొడి మట్టిని తింటుంది. ప్రతి చదరపు మీటర్‌కు 200 వానపాములు ఉంటాయనుకుంటే.. రెండున్నర ఎకరాల పొలంలో ఏడాదికి 80 టన్నుల మట్టిని తింటాయి. మట్టితోపాటు ఇసుక, ముడి రాళ్లు, సున్నం రాళ్లను కూడా తింటాయి. ఒక చదరపు అడుగు నేలలో వానపాములు ఏడాదిలో కనీసం 3 కిలోల 600 గ్రాముల మట్టిని తిని విసర్జిస్తుంటాయి. వానపాములు మట్టిలో పైకి కిందికి తిరుగుతూ విసర్జితాలను ఎక్కడికక్కడే వదలడంతో.. భూమి గుల్లబారి ఉండి నీటిని, గాలిని నిరంతరం నింపుకుంటూ, సారవంతంగా తయారవుతుంది.



భూమిలో ఉండే వానపాములు

టన్నులకొద్దీ ఎరువు

వానపాముల విసర్జితాల్లో ఐదు రెట్లు ఎక్కువ నత్రజని, ఏడు రేట్ల ఎక్కువ పాస్ఫేట్, 11 రేట్ల ఎక్కువ పొటాష్, రెండు రెట్ల ఎక్కవ కాల్షియం, 4 రేట్ల ఎక్కువ మెగ్నీషియం ఉంటుంది. దీనికితోడు వానపాముల విసర్జితాల్లో సేంద్రియ పదార్థాన్ని కుళ్లబెట్టే బాక్టీరియా 13 రేట్లు ఎక్కువగా ఉండడమే కాకుండా, వ్యాధికారక క్రిములను నశింపజేసే సూక్ష్మజీవులు కూడా ఉంటాయి. వానపాము ఎంత బరువు ఉంటుందో, అదేస్థాయిలో విసర్జితాలను ప్రతిరోజు విడుస్తుంటుంది. ఎండిన స్థానిక వానపాము దేహంలో 72 శాతం ప్రోటీన్లుంటాయి. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఆహార కొరత వచ్చినప్పుడు జపాన్ ప్రభుత్వం స్థానిక నేలల్లోని వానపాములను ఆహారంగా తినమని ప్రజలకు సూచించింది. వానపాము చనిపోయిన తర్వాత, అది మట్టిలో కలిసిపోయినా.. 10 మిల్లీ గ్రాముల నైట్రేట్ అందుబాటులోకి వస్తుంది.

రైతుల అశ్రద్ధ

వానపాములను ఎక్కడినుంచో తీసుకొచ్చి వేయనవసరం లేదు. స్వతహాగా భూమిలోనే ఉంటాయి. వాటిని కాపాడడమే రైతులు చేయాల్సిన పని. కాని, వానపాములను పక్కన పెట్టి రైతులు ఒక్కరిని చూసి ఇంకొకరు బస్తాలకొద్దీ రసాయన ఎరువులను పొలాల్లో గుమ్మరిస్తున్నారు. దీంతో వ్యవసాయ యోగ్యమైన భూములు ఎందుకు పనికి రాకుండా చౌడు నేలలుగా మారి పంటలు పండని పరిస్థితి ఏర్పడింది. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని పలుచోట్ల సమావేశాలు నిర్వహిస్తున్నా.. రైతులు పెద్దసంఖ్యలో రావడం లేదు. వ్యవసాయ, ఉద్యాన శాఖ ద్వారా వర్మి కంపోస్టు తయారు చేసేందుకు షీట్లు ఇచ్చిన వాటిని ఎడ్లబండ్లపై బోరాలుగా ఉపయోగిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు.

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



పెద్దపల్లి పట్టణంలోని కునారం రోడ్డులో నల్లా పైపులైన్ లీకై నీరంతా రోడ్డుపై ప్రవహిస్తోంది. ప్రధాన రహదారి కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

శిథిలావస్థ



గట్టెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందో తెలియక భయంభయంగా విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. గదుల్లో కూర్చోకపోయినప్పటికీ పక్కనే మరో భవనంలో కూర్చొని విద్యాభ్యాసం చేస్తుంటే పెచ్చులు ఊడి పడుతున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

- అధ్వానంగా గట్టెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం
- పెచ్చులూడుతున్న స్లాబ్
- భయాందోళనలో విద్యార్థులు

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం నిజాం కాలం నాటిది. కూలిపోతుండడంతో విద్యార్థులను మరో గదుల్లో కూర్చోబెడుతున్నారు. అయినప్పటికీ భయంభయంగా విద్యార్థులు భవనం కూలి పక్కన కూర్చుంటున్న వారిపై పడుతుందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ హైస్కూల్‌లో 106 మంది విద్యార్థులు ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు సైతం అందులోనే కొనసాగుతుండడంతో గ్రామంలో ఉన్న పిల్లలందరు మెజారిటీ సభ్యుల పిల్లలు ఇందులోనే చదువుతున్నారు. అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తుండడంతో భవనం నాని ఎప్పుడు కూలి మీద పడుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక సర్పంచ్ నల్లవెల్లి రాజమౌళి గ్రామపంచాయతీ తీర్మాణం చేసి భవనం కూల్చివేతకు అనుమతి ఇవ్వాలని అధికారులకు చెప్పినప్పటికీ అనుమతులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కూల్చివేసేందుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌కు విన్నవించారు.

భయంగా ఉంది



పాఠశాల భవనం నిజాం కాలం నాటిది. పెచ్చులు ఊడి పడుతున్నాయి. ఎవరి మీద కూలుతుందో తెలియని పరిస్థితి, అధికారులు చొరవ తీసుకుని కూల్చివేయాలి.

– అంకిత, విద్యార్థిని

అధికారులకు సిఫార్సు చేశా



భవనం పరిస్థితిని రెండేళ్ల క్రితమే అధికారులకు తెలియజేశా. ప్రమాదకరంగా ఉందని భవనాన్ని కూల్చివేసి ప్రమాదం నుంచి కాపాడాలని రాతపూర్వకంగా డీఈవోకు అందించా. తదుపరి నిర్ణయం అధికారులదే.

– సీహెచ్. అనురాధ, హెచ్‌ఎం, గట్టెపల్లి

న్యూస్ బాక్స్

గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలి

పెద్దపల్లిటౌన్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు, రామగుండం కార్పొరేటర్ పాలిత్య రవినాయక్ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కన్నాల, బసంత్‌నగర్, ధర్మారం లంబాడితండా తదితర ప్రాంతాల్లో గిరిజనులు అధికంగా ఉన్నారని, వారి సంక్షేమానికి పాఠశాల ఏర్పాటు అవసరముందన్నారు.

వృద్ధురాలి నేత్రదానం

ఓదెల: ఓదెలకు చెందిన సుంచు చంద్రమ్మ(95)అనే వృద్ధురాలి నేత్రాలను దానం చేసినట్లు సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి డివిజన్ కన్వీనర్ డాక్టర్ బీష్మాచారి బుధవారం తెలిపారు. అనారోగ్యంతో మృతి చెందిన చంద్రమ్మకు ముగ్గురు కుమారులు, కూతురు ఉన్నారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు సారంగం, భువనగిరి రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

సుల్తానాబాద్: కాట్నపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో సుభద్ర బుధవారం పరిశీలించారు. 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి స్పందించి అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య తగ్గడంతో ఆమె సందర్శించారు. ఆమె వెంట సూపర్‌వైజర్ ఉమ, కార్యకర్తలు ఉన్నారు.

ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

పెద్దపల్లిఅర్బన్: ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ పక్షాన మద్దతునిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు మాదాన నారాయణ, ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ బుధవారం ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం ప్రకటించటంతోపాటు, ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ వైఖరికి నిరసనగా పెద్దఎత్తున ఆందోళనలకు పిలుపునిస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో ఆసక్తి కనబర్చాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈవో కవిత

ఎలిగేడు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకుని క్రీడల్లో రాణించాలని ఎంఈవో కవిత అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అండర్–14, అండర్–17 విభాగాల్లో ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలను బుధవారం ప్రారంభించారు. క్రీడలు ఆడటం వల్ల శారీరకదారుఢ్యం పెంపొందడంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించి ఉత్తమ క్రీడానైపుణ్యం కనబర్చిన క్రీడాకారులను డివిజన్ స్థాయికి ఎంపిక చేశారు. ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ అడ్డగుంట తిరుపతిగౌడ్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు దామోదర్, రవీందర్, పీఈటీలు వీరన్న, సంతోశ్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: విద్యార్థిని, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంఈవో నర్సింగం అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. శుక్రవారం వరకు క్రీడలు కొనసాగనున్నాయి. ఎస్‌జీఎఫ్ జిల్లా కన్వీనర్ అంతటి శంకర్‌గౌడ్, పీఈటీలు రాజ్‌కుమార్‌గౌడ్, రమేశ్, ఎక్బాల్, సత్యం, కృష్ణవేణి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి తిరుపతి పాల్గొన్నారు.

శానిటేషన్ పనుల పరిశీలన



శానిటేషన్ పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్‌లో జరుగుతున్న శానిటేషన్, తాగునీటి గేట్‌వాల్వ్ పనులను ఎంపీడీవో శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. గ్రామంలో తాగునీటిని సరఫరా చేసే గేట్‌వాల్వ్‌లు, ఆన్‌ఆఫ్ లేని నల్లాలు, మేన్‌లైన్‌కు రెండు ఇంచుల పైపులు బిగించుకున్నారని తద్వారా అనేకమంది ప్రజలకు తాగునీరు సక్రమంగా అందడం లేదని రెండురోజుల క్రితం వాటర్ సరఫరా నిలిపివేయించారు. గేట్‌వాల్వ్‌లు, ట్యాంక్ శుభ్రం చేయించడంతోపాటు శానిటేషన్ పనులు నిర్వహించారు. ఈవోపీఆర్‌డీ రమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సువిశాల, ఉపసర్పంచ్ కొత్త శ్రీనివాస్, వార్డుసభ్యులు కనకట్ల నర్సింగం, అట్ల రాజు, సెక్రటరీ అంజయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బిల్లులు చెల్లించండి



ఓదెల మండలం గోపరపల్లెలో స్వచ్ఛ భారత్‌లో నిర్మించుకున్న మరగుదొడ్ల లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలి. ఇంటింటా మరగుదొడ్డితోపాటు ఇంకుడుగుంతలు పూర్తిచేసుకున్నప్పటికీ బిల్లులు చెల్లించటంలో అధికారులు జాప్యం చేస్తున్నారు. బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలి.

- కాశవేన చేరాలు, గోపరపల్లె

అధ్వానంగా డ్రెయినేజీలు



పెద్దపల్లి మండలం ముత్తారంలో మురుగునీటి కాలువలు అధ్వానంగా మారాయి. కాలువలన్నీ మట్టితో నిండిపోయి మురుగునీరు రోడ్డుపైనే పారుతున్నాయి. పంచాయతీ కార్యదర్శికి సమాచారమిచ్చినా స్పందించడంలేదు. దోమలు వ్యాప్తి చెంది రోగాలబారిన పడుతున్నం. ఇప్పటికైనా డ్రెయినేజీలు శుభ్రం చేసి, లేని వీధుల్లో కొత్త కాలువలను నిర్మించేలా చూడాలి.

- జహంగీర్, ముత్తారం

ముగిసిన కబడ్డీ, నెట్‌బాల్ పోటీలు

కబడ్డీ బాలికల విజేతలు

ప్రథమ	టీఎస్‌డబ్ల్యూఆర్‌జెసీ చింతకుంట
ద్వితీయ	సహస్రా జూనియర్ కళాశాల,కరీంనగర్

కబడ్డీ బాలుర విజేతలు

ప్రథమ	ప్రభుత్వ పాఠశాల జమ్మికుంట
ద్వితీయ	టీఎస్ మోడల్ స్కూల్ సైదాపూర్



ట్రోఫీ అందుకుంటున్న బాలుర కబడ్డీ విజేత జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కళాశాలల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 19 కబడ్డీ, నెట్‌బాల్ పోటీలు ముగిశాయి. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి పలుజట్లు హాజరయ్యాయి. విజేతలకు ట్రోఫీలు అందించారు. బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె.రవీందర్, జిల్లా కళాశాలల క్రీడాసమాఖ్య కార్యదర్శి ఇ.నాగేశ్వర్‌రావు, పీడీలు పాల్గొన్నారు.

‘ఈ-ములాఖత్’ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్



మాట్లాడుతున్న జైలు సూపరింటెండెండ్ శివకుమార్‌గౌడ్

కరీంనగర్‌క్రైం: రాష్ట్ర ప్రభుత్వం, జైళ్లశాఖ సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఈ ములాఖత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా జైలు ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జైళ్లశాఖ ములాఖాత్‌లకు వచ్చే వారికోసం ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఈ ములాఖాత్ ప్రవేశపెట్టిందని, దీనిని గతనెల నుంచే అమలు చేస్తున్నామని తెలిపారు. ఖైదీలు వారి బంధువులు అవగాహన పెంచుకుంటే సమయం ఆదాతోపాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖైదీలతో ములా ఖాత్ అయ్యే అవకాశం ఉందన్నారు. ఈప్రిసన్స్.నిక్.ఇన్ సైట్‌లోకి వెళ్లి ములాఖాత్‌కు వచ్చే వారి సమాచారం నమోదు చేయడంతోపాటు ఏ ఖైదీని కలుస్తున్నారు, సమయం, తేదీ తదితర అంశాలు ఇవ్వాలని తెలిపారు. దీని ఆధారంగా ములాఖత్ సమయం, తేదీ రెండు కూడా నిర్ధారణ అవుతాయని తెలిపారు. ఈ ప్రింట్ పేపర్ తీసుకుని వస్తే ఖైదీని కలిసి వెళ్లవచ్చని తెలిపారు.

మండలాలవారీగా డిస్ట్రిబ్యూటర్ల నియామకం

మై నేషన్ నినాదంలో భాగంగా జైలు ఉత్పత్తులు అమ్మకాలు చేయడానికి మండలవారీగా డిస్ట్రిబ్యూటర్లను నియమించడానికి జైళ్లశాఖ నిర్ణయించిందని, కార్యాలయంలో దరాఖాస్తు చేసుకుంటే పరిశీలించి అనుమతి ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలోని జైళ్లలో ఉత్పత్తి అవుతున్న పలు వస్తువులు అందిస్తామని తెలిపారు. ఖైదీలకు సైకాలజీ తరగతులు బోధించేందుకు లెక్చరర్‌ను నియమించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సైకాలజీలో పీజీ చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా జైలుశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంక్‌ద్వారా ప్రతీరోజు రూ.40 వేలకు పైగా ఆదాయం వస్తోందని, దీనిని మరింత పెంచడానికి పలు పథకాలు అమలుచేస్తామన్నారు. విద్యా దానంలో ఇప్పటికే సుమారు 300 మంది ఖైదీలను అక్షరాస్యులుగా మార్చామని తెలిపారు. న్యాక్ ఆధ్వర్యంలో జిల్లా జైలులో ప్లంబింగ్ కోర్సు ప్రారంభించారని దీనిలో ప్రతీ బ్యాచ్‌లో 25 మంది చొప్పున 3 నెలలపాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందిస్తామని వీటితోపాటు మున్ముందు మరిన్ని కోర్సులు ప్రారంభించడానికి న్యాక్ ముందుకు వచ్చిందని తెలిపారు. ఉన్నతి కార్యక్రమంలో తాజాగా మూడోబ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకుందని ఇప్పటి వరకూ మూడు బ్యాచ్‌ల్లో 90 మంది శిక్షణ పొందారని తెలిపారు. తరచూ నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి ఉపాధి శిక్షణ ఇస్తున్నామని ఇప్పటివరకూ ఇక్కడ శిక్షణ పొందిన ఏ ఖైదీ తిరిగి నేరాలు చేయలేదన్నారు.

ఖైదీలకు ప్రధానమంత్రి బీమా యోజన

వారంరోజులపాటు జిల్లా జైలులో రిమాండ్‌గా ఉండే ప్రతీ ఖైదీకి ప్రధానమంత్రి బీమా యోజన పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. వారికి బ్యాంక్ అకౌంట్లు తెరిపించి ఈ పథకంలో చేర్చి బీమా అందిస్తున్నామన్నారు. దీంతో ఖైదీలకు బీమా యోజన లబ్ధి చేకూరుతుందన్నారు.

నర్సరీ ఏర్పాటు..

జైలులో నర్సరీ ఏర్పాటు చేస్తున్నామని త్వరలో మొక్కలు పెంపకం చేపడతామని ప్రాంగణంలో అమ్మకాలు చేస్తామని శివకుమార్ తెలిపారు. అన్ని రకాల పండ్ల, పూల మొక్కలు అందుబాటులో ఉంచుతామన్నారు. కొత్తపల్లిలో మరో పెట్రోల్‌బంక్ లీజుకు తీసుకుంటున్నామని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

ప్రీ-క్వార్టర్ ఫైనల్‌కు క్యారమ్స్ పోటీలు

- ఎన్టీపీసీ పీటీఎస్‌లో మూడోరోజు రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు



క్యారమ్స్ ఆడుతున్న మహిళా క్రీడాకారులు

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లో తెలంగాణ సీనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ చాంపియన్‌షిప్-2017 పోటీలు మూడోరోజు బుధవారం ప్రీ-క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి. జ్యోతిక రిక్రియేషన్ క్లబ్‌లో మూడోరోజు ఇద్దరు క్రీడాకారులు బ్లాక్ స్లామ్ చేశారు. మెన్స్ సింగిల్స్ నాలుగోరౌండ్, మెన్స్ సింగిల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్, మెన్స్ డబుల్స్ మూడోరౌండ్, మెన్స్ డబుల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్, మహిళా సింగిల్స్ మొదటి, రెండోరౌండ్, వెటరన్ సింగిల్స్ రెండోరౌండ్ పోటీలు జరిగాయి. రాజశేఖర్‌పై ఎస్.రమేశ్, ముజఫర్‌పై హకీంలు బ్లాక్‌స్లామ్ చేసినట్లు హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

విజేతల వివరాలు

మెన్స్ సింగిల్స్ నాలుగో రౌండ్

ముజఫర్‌పై హకీం, మధుకర్‌పై మహేశ్‌కుమార్, మల్లేశ్‌పై జహీర్ అహ్మద్, ఉదయ్‌కుమార్‌పై జాఫర్, విజయ్‌పై సూర్యప్రకాశ్, మురళీకృష్ణపై జయకుమార్, శేఖర్‌పై నవీన్, రాముపై అహ్మద్, రాజశేఖర్‌పై రమేశ్, మొమిజోద్దిన్‌పై కె.శ్రీనివాస్, నరేశ్‌పై వసీం, నాయుడుపై సాహిల్, జాన్సన్‌పై కృష్ణ, మనోహర్ రావుపై సాహ్రూఖాన్, నాయర్‌పై ఎస్.కే.మహ్మద్.

మెన్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్ విజేతలు

మహేశ్‌కుమార్‌పై హకీం, జాఫర్‌పై జమీర్ అహ్మద్, జయకుమార్‌పై సూర్యప్రకాశ్, కళ్యాణ్‌పై నవీన్, రమేశ్‌పై అహ్మద్, వసీంపై కే.శ్రీనివాస్, సాహిల్‌పై కృష్ణ, షారూఖ్‌ఖాన్‌పై ఎస్.కే.మహ్మద్.

మెన్స్ డబుల్స్ మూడోరౌండ్

మహబూబ్‌ఖాన్, గోపాల్‌పై నందుకుమార్, నరేశ్, నాయర్, రాముపై నవీన్, లలిత్ స్వామి, మల్లేశ్, అంజిపై నాయుడు, సూర్యప్రకాశ్, కృష్ణయ్య, విష్ణు రావుపై మహేశ్, డి.మహేశ్, వినోద్‌కుమార్, మనోహర్‌పై జాఫర్, వసీం, సంపత్, మధుకర్‌పై కృష్ణ, జయప్రసాద్, జహీర్ అహ్మద్, వెంకటేశ్‌పై అబ్దుల్, సయ్యద్ మోహిజ్, ఇమ్రాన్, పోచన్నపై కే.శ్రీనివాస్, జయకుమార్.

మెన్స్ డబుల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్

నర్సయ్య, దేవేందర్‌పై అహ్మద్, మహ్మద్, మనోజ్‌కుమార్, నరేశ్‌పై సాహిల్, సూరజ్, రఫీ, సత్యంబాబుపై నవీన్, లలిత్ స్వామి, విజయ్, సృజన్‌పై హకీం, షాహ్రూఖాన్, మహేశ్, పి.మహేశ్‌పై నాయుడు, సూర్యప్రకాశ్, కృష్ణ, జయప్రసాద్‌పై అబ్దుల్లా, మోహిజ్.

మహిళా సింగిల్స్ మొదటి రౌండ్

ఆమనిపై ఉషారాణి, ప్రియాంకపై స్వాతి, మల్లికపై సౌమ్య, అశ్వనిపై సునిత.

మహిళా సింగిల్స్ రెండోరౌండ్

స్వాతిపై తిరుమల, మౌనికపై అఫ్రష్ఉన్నిసా, జయశ్రీపై పద్మజ.

వెటరన్ సింగిల్స్ రెండోరౌండ్..

రాజేంద్రన్‌పై ఎం.వి.రావు, యాదగిరిపై ప్రసాద్, ఖలీల్‌పై రవిశంకర్, ఖలీంపై శ్రీరాములు, స్వామిపై శ్రీనివాసరావు, పూర్ణానందంపై సీతారాం, నారాయణపై సాబిర్‌అలీ, సత్యనారాయణపై సుబ్రమణ్యం, రాజయ్యపై గిరిధర్, భాస్కర్‌పై రాజులు గెలుపొందినట్లు హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. గురువారం రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీల ఫైనల్స్‌తోపాటు బహుమతి ప్రదానం జరగనున్నట్లు జ్యోతిక క్లబ్ కార్యదర్శి యం.నర్సయ్య, సమ్మిరెడ్డి,రాజేందర్ తెలిపారు.

ప్రాజెక్టులను అడ్డుకుంటే పుట్టగతులుండవు

- పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్

జగిత్యాల: కాళేశ్వరం ప్రాజెక్ట్ రైతులకు ఎంతో మేలని, ఇది జీవనధార అని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ అన్నారు. జగిత్యాలకు వచ్చిన ఆయన టీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేందుకే ప్రయత్నిస్తున్నారని, వారికి పుట్టగతులుండవన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో పర్యావరణ అనుమతులకోసం అభిప్రాయ సేకరణ చేపడితే అభిప్రాయాలు చెప్పాలే గానీ అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. సీఎం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా ఎస్సారెస్పీకి పునర్జీవం తీసుకువచ్చారని, ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో నీరు నింపేలా రూ.2 వేల కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్‌తో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పాలమూరు జిల్లా ప్రజలకు నీరందించాలనే ఉద్దేశంతో ప్రాజెక్టులు చేపడుతుంటే వాటిపై సైతం కేసులు వేశారన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి ఇప్పటికైనా అసత్యపు ఆరోపణలు మానుకోవాలన్నారు. సీఎం చేపట్టే పనులతోనే ప్రతీ ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, ధర్మపురి పీఏసీఎస్ చైర్మన్ బాదినేని రాజేందర్ పాల్గొన్నారు.


కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.





ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..

గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్‌ఏ మాత్రలు, టీబీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.


- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా?

- నమోదైన వ్యాపారులు : 1,95,411
- ఇంకా మారాల్సింది: 5, 639
- అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
- చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411

ప్రయోజనం



మున్సిపాలిటీలో నమోదు

- ➡ నూతన దంపతులకు వెసులుబాటు
- ➡ అవగాహన లేక నమోదు కాని వివాహ రిజిస్ట్రేషన్‌లు



జగిత్యాల: వివాహ బంధాన్ని ప్రభుత్వపరంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలుంటాయి.వివాహం జరిగిన వెంటనే దంపతులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే చట్టపరమైన హక్కులు వర్తించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది. ప్రజలకు మున్సిపాలిటిల్లో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకుంటారని అవగాహన లేదు. పెళ్లి అయిన ప్రతి జంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూములు రిజిస్ట్రేషన్లు, ముటేషన్లు తదితర పనులపై బిజీగా ఉండటంతో నూతన దంపతులకు రోజుల తరబడి తిరగాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఈ ఇబ్బందులను గమనించి గతంలోనే మున్సిపాలిటీల్లోనూ వివాహ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అనుమతించింది. వివాహ నమోదు ప్రక్రియను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మున్సిపాలిటీలకు వివాహ నమోదు బాధ్యతలను అప్పగించింది. దీనిపై పెద్దగా ప్రచారం లేకపోవడంతో వివాహాల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన దంపతులే లేరు. కానీ బల్దియా పరిధిలోకి వచ్చిన వారు మాత్రమే దీనికి అర్హులు. మున్సిపాలిటీల్లో వివాహం అయిన సంవత్సరంలోపు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం ఉంటుంది. 21 రోజుల్లో దరఖాస్తులు చేసుకుంటే ఉచితంగానే ప్రక్రియ పూర్తి చేస్తారు. లేనిచో అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

కావాల్సిన ధ్రువపత్రాలు

- ఎసెస్సీ మెమో, ఆధార్‌కార్డు, దంపతుల పెళ్లిఫొటోలు, పెళ్లిపత్రిక, ముగ్గురు సాక్షులు కావాల్సి ఉంటుంది.
- ఎసెస్సీ మెమో, ఆధార్‌కార్డులపై గెజిటెడ్ అటాచ్డ్ చేయించాల్సి ఉంటుంది.

ప్రయోజనాలు

- రిజిస్ట్రేషన్ నమోదుతో చట్టపరమైన హక్కులు వర్తించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది.
- స్త్రీలకు వివాహ సంబంధమైన పూర్తి భద్రత ఏర్పడుతుంది.
- రిజిస్ట్రేషన్ చేయించుకుని ధ్రువపత్రాలు పొందిన భార్యభర్తలకే విదేశాలకు అనుమతిస్తారు.
- న్యాయసంబంధమైన విషయంలో వీటి ద్వారా స్త్రీలు తమకు రావాల్సిన ప్రయోజనాలు పొందవచ్చు.

మున్సిపాలిటీల్లో నమోదు చేసుకోవచ్చు



వివాహ రిజిస్ట్రేషన్ నమోదును మున్సిపాలిటీల్లోనూ చేయించుకోవచ్చు. కానీ బాల్దియా పరిధిలోకి వచ్చే దంపతులకు మాత్రమే. ప్రభుత్వం గతంలోనే అవకాశం కల్పించింది. కానీ ఎక్కువ శాతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే చేసుకుంటున్నారు. బల్దియాలో కూడ చేసుకోవచ్చు.

– సంపత్‌కుమార్,
మున్సిపల్ కమిషనర్

ఓవైపు పంటను ఆశించిన పురుగులు.. మరోవైపు దిగుబడి దిగులు.. ఈ నేపథ్యంలో ఏ రైతైనా పంటను కాపాడుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతాడు. ఈక్రమంలో పురుగు మందుల పిచికారికి పూనుకుంటాడు. అయితే ఇక్కడే అసలు విషయాన్ని మరిచిపోతున్నాడు రైతన్న. పురుగు మందులో ఉండే రసాయనాలను లెక్క చేయకుండా.. ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకుండా పంటలపై పిచికారి చేస్తున్నాడు. ఈ సమయంలో ఆ రసాయనాలను పీల్చుకొని అనారోగ్యం బారిన పడుతూ మృత్యువాత పడుతుండడం విచారకరం. ఈ నిర్లక్ష్యం కారణంగా మృతుడి కుటుంబసభ్యులు దిక్కు లేని వారవుతున్నారు. పిచికారి చేస్తున్నప్పుడు కచ్చితంగా గ్లౌజ్‌లు, శరీరం కనబడకుండా దుస్తులు ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు. అన్నదాతలు తస్మాత్ జాగ్రత్త..



ప్రాణ
పిచి

జగిత్యాలఅగ్రికల్చర్: వ్యవసాయ శాస్త్రవేత్తలు అధిక దిగుబడినిచ్చే రకాలను రూపొందిస్తుండగా.. పంటలపై ఆశించే చీడపీడల నుంచి రక్షణ పొందేందుకు రైతులు క్రిమిసంహారక మందులను వాడడం పరిపాటిగా మారింది. ఆయా పంటలకు జరిగే నష్టంలో దాదాపు 20–25 శాతం నష్టం చీడపీడల వల్లే కలుగుతున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పురుగు మందులు ఆయా పంటలపై పిచికారి చేయడంలో రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో అక్కడికక్కడే మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నెల వ్యవధిలో నలుగురు అన్నదాతలు చనిపోయారు.

అవసరమైతేనే పురుగు మందులు

రైతులకు పురుగు మందుల వాడకంపై పెద్దగా అవగాహన ఉండడం లేదు. గ్రామాల్లోని ఫర్టిలైజర్ డీలర్లు, పురుగు మందుల వ్యాపారులు చెప్పే మందులనే పిచికారి చేస్తున్నారు. ఒక్కో కంపెనీ తయారు చేసే మందు ప్రభావం ఒక్కో రకంగా ఉంటుంది. అది పిచికారి చేసే మనిషిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏ పురుగుకు ఏ మందు కొట్టారో రైతులకే తెలియని పరిస్థితి నెలకొంది. మందును పంటలపై పిచికారి చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా రైతులకు తెలియడం లేదు. కొన్ని పిచికారి చేసే రసాయన మందులు ఘాటైన వాసన కలిగి ఉంటే, కొన్ని మందులు తేలికగా ఉంటాయి. రైతులు ఇవేమి పట్టించుకోకుండా, ఇష్టం వచ్చినట్లు మందును పిచికారి చేస్తూ ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు.



పిచికారి చేసేప్పుడు జాగ్రత్త

రసాయన మందు ప్రభావం పిచికారి చేసే వ్యక్తిపై లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. చాలామంది పిచికారి చేసేప్పుడు బీడీలు, సిగరెట్లు తాగడం, పాన్ పరాగ్, గుట్కా నమలడం వంటివి చేస్తుంటారు. భోజనం వేళ అయితే సబ్బుతో కడుక్కోకుండానే అన్నం తింటుంటారు. దీంతో మందు ప్రభావం మనకు తెలియకుండానే వివిధ రూపాల్లో మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. మనిషి నాడీ, శ్వాస వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీనికితోడు పిచికారి చేసేప్పుడు గాలి ఏ వైపు నుంచి వీస్తుందో గమనించక పిచికారి చేస్తుంటారు. పిచికారి చేసే మందు ముక్కు ద్వారా శరీరంలోకి వెళ్తుంది. దీంతో వాంతులు కావడం, తల తిరగడం, శరీరమంతా చెమటలు పట్టడం జరుగుతుంది. రసాయన మందు పిచికారి చేసేప్పుడు తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు వేసుకోవాలి. పిచికారి చేసే స్ప్రేయర్‌కు లీకేజీలు లేకుండా చూసుకోవాలి. పిచికారి చేసే సమయంలో గాలి ప్రభావంతో కళ్లలో మందు పడకుండా కళ్లద్దాలు కూడా పెట్టుకోవాలి. శరీరంపై రసాయన మందు పడకుండా లూజు దుస్తులు ధరించాలి. పిచికారి పూర్తయిన తర్వాత తలపైభాగం నుంచి స్నానం చేయాలి. పిచికారి చేసే వ్యక్తికి ఏమైనా గాయాలై ఉంటే, ఆ గాయాలు కనబడకుండా ప్లాస్టర్ వేసుకోవాలి. లేదంటే తొందరగా రసాయన ప్రభావం ఆ పుండ్లపై పడుతుంది. పిచికారి చేసిన సమయంలో అనారోగ్యం కలిగితే, వెంటనే సమీపంలోని వైద్యుడి వద్దకు తీసుకెళ్లాలి. వైద్యుడికి మందు ప్రభావం తెలిసేందుకు, పిచికారి చేసిన మందును కూడా డాక్టర్‌కు చూపించాలి.



ం తీస్తున్న ికారి

జమ్మికుంట మండలం కోరపల్లి పరిధిలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన బౌతు యాదగిరి(41) ఆదివారం తన పత్తి చేనులో పురుగుల మందు పిచికారి చేశాడు. ఇంటికి వచ్చి నీళ్లు తాగాడు. కొంతసేపటికి వాంతులు చేసుకుని అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబసభ్యులు హుటాహుటిన ఆటోలో ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలో మరణించాడు.

- ☛ పంటను కాపాడుకుందామని పురుగు మందు పిచికారి చేస్తున్న రైతులు
- ☛ కనీస జాగ్రత్త చర్యలు తీసుకోని వైనం
- ☛ ఉమ్మడి జిల్లాలో 30 రోజుల్లో నలుగురి మృత్యువాత

పురుగు మందులు ఎప్పుడు వాడాలంటే..



చాలామంది రైతులకు పురుగు మందులు ఎప్పుడు పిచికారి చేయాలో తెలియడం లేదు. పంట పొలాల్లో ఏమాత్రం పురుగు కనిపించినా వెంటనే పురుగు మందులను పిచికారి చేయడం చాలామంది రైతులకు అలవాటుగా మారింది. దీనివల్ల రైతుకు శ్రమతోపాటు ఆర్థికంగా కూడా నష్టం కలుగుతుంది. ముందుగా మనం సాగు చేసిన పంటను ప్రతి రెండు, మూడు రోజులకోసారి పరిశీలించాలి. పంటకు ఏ పురుగు వల్ల ఎలాంటి నష్టం జరుగుతుందనే దానిపై అవగాహన కలిగి ఉండాలి. పంటలకు చీడపీడలు ఆశించినప్పుడు రైతులు తమకు తోచిన లేదా తోటి రైతులు చెప్పిన పురుగు మందులను వాడడం పరిపాటిగా మారింది. పురుగు మందులను పదేపదే వాడుతుండడంతో వాతావరణ కాలుష్యంతోపాటు తినే ఆహార పదార్థాలు పురుగు మందుల అవశేషాలతో కలుషితమవుతున్నాయన్న విషయం గ్రహించడం లేదు. రైతులు చీడపీడలు సోకిన మొక్కను వ్యవసాయాధికారికి లేదా వ్యవసాయ శాస్త్రవేత్తకు చూపించి, సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. కేవలం పత్తి పంటను రక్షించేందుకు ఇటీవల 10–15సార్లు వివిధ రకాల పురుగు మందులను అధిక మోతాదుల్లో విచక్షణారహితంగా వాడుతున్నారని ఓ సర్వేలో తేలింది.

జాగ్రత్తలు తీసుకోవడం లేదు



పురుగు మందులు పిచికారి చేసేప్పుడు రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఒక్కో మందు ప్రభావం ఒక్కో రకంగా ఘాటైన వాసన ఉంటుంది. ఆ మందులను పిచికారి చేసినప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణం మీదకు వచ్చే అవకాశం ఉంటుంది. పిచికారి చేసేవారు తప్పనిసరిగా గ్లౌజ్‌లు, శరీరం కనబడకుండా దుస్తులు ధరించాలి.

– డాక్టర్ మల్లారెడ్డి, సీనియర్ ప్రొఫెసర్, పొలాస

అవసరం మేరకే వాడాలి



అవసరం మేరకే పురుగు మందులు పిచికారి చేయాలి. చాలామంది రైతులు అవసరం ఉన్నా, లేకున్నా పురుగు మందులు పిచికారి చేయడం ఇటీవల బాగా పెరిగింది. ఏ పురుగైనా తీవ్ర నష్టం చేసినప్పుడు మాత్రమే పురుగు మందు పిచికారి చేయాలి. కాని చాలామంది డీలర్లు చెప్పారని అవసరానికి మించి మోతాదును పంటలపై పిచికారి చేస్తున్నారు. ఇది మానుకోవాలి.

– డాక్టర్ వెంకటయ్య, సీనియర్ శాస్త్రవేత్త, పొలాస



ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా పురస్కారం

ఈల.. భళా..

- ఈలపాటతో గుర్తింపు పొందిన నర్సయ్య
- తెలంగాణలో ఒకేఒక్కడు
- మూడు దశాబ్దాల క్రితమే ఈలరత్న బిరుదు
- నేడు హైదరాబాద్‌లో ఘన సత్కారం

‘ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు సినీ పరిశ్రమలో ఈలపాట రఘురామయ్య ప్రసిద్ధుడు. తెలంగాణలో అరుదైన ఈ కళను సొంతం చేసుకున్న ఒకేఒక్కడు గడ్డం నర్సయ్య’ ఇది మంత్రి కేటీఆర్ ప్రశంస.

శ్రుతి సహిత సంగీతానికి లయబద్ధమైన సాహిత్యం తోడైతే పరవశించని మనసు, స్పందించని మనిషి ఉండడు అంటుంటారు. సంగీతానికి ఉన్న మహత్యం కూడా అదే. యాదృచ్ఛికంగా ప్రారంభమైన ఈల వేసే ప్రక్రియను, ఈలతో పాటలు ఆలపించడాన్ని తదేక దీక్షతో సాధన చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు గడ్డం నర్సయ్య. ఒక భాషలో ఆలపించే గీతం బహుశా ఆ భాష తెలిసినవాళ్లనే స్పందింపజేస్తుంది. అయితే భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల్లో సుప్రసిద్ధ గీతాలను తన ఈలతో ఆలపించి అన్ని వర్గాలవారిని అలరించారు. ఆయనను గురువారం హైదరాబాద్‌లో సినీ కల్చరల్ అకాడమీ, జంట నగరాల సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించనున్న సందర్భంగా కథనం.

సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల జిల్లాకేంద్రానికి చెందిన గడ్డం ఎలయ్య–వెంకవ్వ దంపతుల ఐదుగురి సంతానంలో పెద్దవాడు నర్సయ్య. వ్యవసాయ నేపథ్య కుటుంబంలో జన్మించినా.. పట్టభద్ర విద్యను అభ్యసించారు. అనంతరం జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే ఈలపాటను సాధన చేశాడు. ఆ కాలంలోనే సాంస్కృతిక కార్యక్రమాలపై అనురక్తితోపాటు తన ప్రతిభాప్రదర్శనతో అందరిలో భిన్నంగా కనిపించాలనే తాపత్రయం ఉండేది.

ప్రముఖుల ప్రశంసలు

- 1988 సెప్టెంబర్ 19న ఆకాశవాణిలో యువవాణి శీర్షికన నర్సయ్య ఈలపాటల కార్యక్రమాన్ని సుమారు 25 నిముషాలపాటు ప్రసారం చేశారు.
- 1992లో ఏపీ శాసనసభ స్పీకర్ శ్రీపాదరావు ప్రశంసలు అందుకున్నారు.
- డిసెంబర్ 27, 2011న ఈలతో జనగణమన గీతాన్ని ప్రముఖుల సమక్షంలో ఆలపించారు.
- తన ఈలపాటలతో ప్రత్యేకంగా రూపొందించిన వాయులీన స్వరాంజలి పేరుతో సీడీని హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

అవార్డులు.. రివార్డులు

- 1992లో సినీ గాయని, గాయకుల సంఘం సారథ్యంలో నిర్వహించిన రాజ్‌కపూర్ స్మారక పురస్కారం పొందారు.
- 1984 నవంబర్ 14 సీనియర్ నటి జమున సమక్షంలో నీ మది చల్లగా అనే సినీ గీతంతోపాటు ప్రజాదరణ పొందిన పలు గీతాలను ఈలతో ఆలపించి ప్రశంసలు అందుకున్నారు.
- 1985 సెప్టెంబర్‌లో అప్పటి జస్టిస్ అమరేశ్వరి చేతులమీదుగా ఈల కోకిల బిరుదును అందుకున్నారు.
- 1986 ఆగస్టు 24న ప్రసిద్ధ గాయని లతామంగేష్కర్ ఆలపించిన ఏ మేరీ వతన్‌కే లోగోం అనే హిందీ గీతాన్ని ఈలతో ఆలపించారు. అప్పటి గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి చేతులమీదుగా ఈలరత్న బిరుదును అందుకున్నారు.
- 2005 ఆగస్టు 4న సిరిసిల్ల నాగుల మల్లయ్య స్మారక పురస్కారం స్వీకరించారు.
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా ప్రభుత్వం రూ.1,00,116 అందించి ఘనంగా సత్కరించింది.

వాస్తవ లాభాలు ప్రకటించాలి

- ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య



మాట్లాడుతున్న వై.గట్టయ్య

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం 2016–17కి రూ.395 కోట్లు నికర లాభాలు వచ్చాయని తక్కువ చేసి ప్రకటించిందని కానీ వాస్తవ లాభాలు ప్రకటించి 30 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. 2015–16లో రూ.1066.13 కోట్లు లాభాలు రాగా 2016–17లో రూ.395 కోట్ల లాభమే ఎలా వస్తుందని ప్రశ్నించారు. జైపూర్‌లోని ఎస్టీపీపీ విద్యుత్ కేంద్రంలో 2016–17లో వచ్చిన రూ.235 కోట్ల లాభాలను కూడా కలిపినప్పటికీ రూ.395 కోట్ల లాభాలే వచ్చాయని యాజమాన్యం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం పెట్టిన ఖర్చులపై కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించి చెప్పాలని ఆయన సూచించారు. సింగరేణిలో ఎన్నికల కోడ్ ఆమలు చేయాలని కోరారు. ఉపాధ్యక్షులు వేల్పుల నారాయణ, బోడగుంట కనకయ్య, జాకబ్, జహూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జీఎం కార్యాలయం ఎదుట ధర్నా

2016–17 వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 30 శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్జీ–1 జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ–1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

సమస్యలు పరిష్కరించే సత్తా హెచ్‌ఎంఎస్‌కే ఉంది

- యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్

గోదావరిఖని: కార్మికుల సమస్యలు పరిష్కరించే సత్తా ఒక్క హెచ్‌ఎం ఎ స్‌కే ఉందని యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలి పారు. బుధవారం జీడీకే–11వ గనిపై ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో యూ నియన్‌ను ఆదరించి గెలిపించాలని కోరారు. యూనియన్‌లో చేరిన ఎం డీ యేసిన్, జి.నరేష్, బి.అరవిందు, కె.వెంకటేష్, ఎన్.లక్ష్మయ్య, ఎ.అయిలయ్యకు కండువాలు కప్పి ఆహ్వానించారు.కేంద్ర ఉపాధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఎంఏ కయ్యూం, గరిగంటి రాజేశం, కాటిక శ్రీని వాస్, బ ండారి సాగర్, బత్తుల కిష్టయ్య, ఎలగందుల మల్లేశం, ఒడ్డేపెల్లి శంకర య్య, ఎల్.హనుమాండ్లు, సంగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ శిక్షణ ప్రారంభం

- సద్వినియోగం చేసుకోవాలి
- ఆర్జీ–1 జీఎం వి.విజయ్‌పాల్‌రెడ్డి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్జీ–1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి

గోదావరిఖని: గోదావరిఖని సింగరేణి స్టేడియంలో నిర్వహించే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకోసం నిర్వహించే ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–1 జీఎం వి.విజయ్‌పాల్‌రెడ్డి కోరారు. జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో బుధవారం జెండా ఊపి శిక్షణ ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అనువజ్ఞులైన ఫ్యాకల్టీతో తరగతులు నిర్వహించి ప్రతీరోజు ఉదయం పౌష్టికాహారం అందిస్తామన్నారు. అనంతరం భారత నావిక దళంలో ఎంపికై న సురేశ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం త్యాగరాజు, పర్సనల్ డీజీఎం బి.హనుమంతరావు, సేవా కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్ సీహెచ్ గంగాధర్, సేవా సమితి, కమ్యూనికేషన్ సెల్ కో–ఆర్డినేటర్లు మేడి తిరుపతి, ఎరుకల సంతోష్‌కుమార్, శిక్షకుడు మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతే మహా గణపతి

జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరావు



ప్రతిజ్ఞ చేయిస్తున్న జల్లా విద్యాధికారి వెంకటేశ్వరావు

గోదావరిఖనిటౌన్ : మట్టి గణపతే మహా గణపతి అని డీఈవో వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం అశోక్‌నగర్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మట్టి గణపతి విగ్రహాలు వాటితో ఉపయోగాలపై అవగాహన కల్పించారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలతో నదులు, చెరువులు, కాలువలు కలుషితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలపై తయారు చేసిన వాల్‌పోస్టర్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంఈవో భవాణి, నేషనల్ గ్రీన్ కోర్ అధికారి విద్యా సాగర్, జిల్లా సౌన్స్ అధికారి రవినందన్‌రావు, జిల్లా సైన్స్ కో–ఆర్డినేటర్ కానుగంటి శ్రీనివాస్, ఉర్దూ మీడియం పాఠశాల హెచ్‌ఎం అలీమోద్దీన్, ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు ఐత మోహన్‌రెడ్డి, ఐతె శివ కుమార్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు



ఇందుర్తిలో ఎండిపోయిన పత్తిపంటను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

ఓదెల: పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు పత్తిపంట ఎండిపోయిందని రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. ఓదెల మండలం మడక, జీలకుంట, ఇందుర్తి, గూడెం గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు, ముసుర్లకు దెబ్బతిన్న పత్తి పంటలను బుధవారం పరిశీలించారు. వ్యవసాయశాఖ అధికారులు, టీఆర్ఎస్ నాయకులు ఇంతవరకు పరిశీలించకపోవడాన్ని తప్పుబట్టారు. ఎండిన రైతుల వివరాలతో ఏడీ తిరుమలప్రసాద్‌కు సెల్‌ఫోన్‌లో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంతోనే అధికారులు రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఫసల్ బీమా యోజనపై ఎందుకు అవగాహన కల్పించలేదని ప్రశ్నించారు. ఏడీ, ఎమ్మెల్యే కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్రకార్యదర్శి గంట రాములు, మాజీ సర్పంచు పడాల రాజు, మాజీ ఉపసర్పంచు మందల సంపత్‌రెడ్డి, నాయకులు నోముల ఇంద్రారెడ్డి, గుడిపాటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు

మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ

కోల్‌సిటీ: గణపతి నవరాత్రోత్సవాలతోపాటు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు నిమజ్జనాన్ని జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రామగుండం నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ తెలిపారు. ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై గణేశ్ ఉత్సవ కమిటీ, వివిధ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం సాయంత్రం మేయర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే మరింత మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సుమారు లక్ష సీరీస్ బల్బులతో నగరంలోని ప్రధాన కూడళ్లను అలంకరించాలని ఎన్టీపీసీ సంస్థ అధికారులను కోరారు. సింగరేణి ఇంటెక్‌వెల్, పుష్కరఘాట్, గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఉత్సవ వేదిక వద్ద అవరసమైన ఫ్లడ్‌లైట్లను అమర్చాలని కోరారు. నగర పాలక సంస్థ రహదారులపై లైటింగ్, నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, గోదావరి నదిలో నిమజ్జనం చేయడానికి అవసరమైన నీటిని ఎల్లంపల్లి నుండి విడుదలయ్యేలా చూడాలని, అవసరమైన చోట తాత్కాలిక విద్యుత్ దీపాలు, వివిధ సంస్థలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ నవరాత్రులు, నిమజ్జనం ఘనంగా జరిగేలా పర్యవేక్షిస్తుందన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, 11వ డివిజన్ కార్పొరేటర్ తానిపర్తి గోపాల్‌రావు, వన్‌టౌన్ సీఐ కృష్ణ , కమిషనర్ డి.జాన్‌శ్యాంసన్, డెప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ డి.శ్రీనివాస్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ రామస్వామి, సింగరేణి సూపరింటెండెంట్ ఇంజినీర్ రాందాస్, ఎన్టీపీసీ అధికారి యుగేంధర్‌రావు, టూటౌన్ ఎస్సై నాగేశ్వర్‌రావు, సింగరేణి ఆర్జీ–2 డీజీఎం రామకృష్ణ, కార్పొరేటర్లు నారాయణదాసు మారుతి, అభిషేక్‌రావు, జనగామ నర్సయ్య, శారద, పీచర శ్రీనివాసరావు, కొలిపాక సుజాత, గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు ఆంజనేయులు, నాయకులు దీటి బాలరాజు, వీస్సంపెట్టి వెంకన్న, వెంకటస్వామి, సురేందర్, సత్యనారాయణ, సమ్మయ్య, అయోధ్య రవీందర్, అడిగొప్పుల రాజు, ముష్కె సంపత్‌యాదవ్, సిరాజొదీన్, గౌస్, తాజొద్దీన్, దస్తగిరిఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

- బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దపల్లిఅర్బన్: నాసిరకం పత్తి విత్తనాలు అందించిన విత్తన కంపెనీపై చర్యలు తీసుకొని రైతులకు పరిహారం అందించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు 659 రకం పత్తి విత్తనాలను రాశీ కంపెనీ విక్రయించిందన్నారు. తెగులును తట్టుకోలేక పంట వాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓదెల, శ్రీరాంపూర్ మండలాల్లో వందల ఎకరాల్లో పంటలు కాత, పూత, పిందే దశలో తెగులును తట్టుకోలేక ఎండిపోయిందన్నారు. నాయకులు పల్లె సదానందం, అక్కెపల్లి క్రాంతికుమార్, పుట్టరవి, ఎర్రోళ్ల శ్రీకాంత్, మర్రి మహేందర్, మేరుగు రవి, వంశీకృష్ణ, దాసరి స్వామిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఆర్జీ–3 జీఎం రాజేందర్‌రెడ్డి



పాల్గొన్న అధికారులు

రామగిరి(సెంటినరీకాలనీ): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ తెలంగాణలో భాగస్వాములు కావాలని ఆర్జీ–3 జీఎం రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ పక్వాడాలో భాగంగా బుధవారం సెంటినరీకాలనీలోని జోన్–2తోపాటు స్థానిక డిస్పెన్సరీలో అధికారులు డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఏపీఏ జీఎం వీరారెడ్డి, ఎస్వోటూ జీఎం పి.శ్రీనివాస్, డీజీఎం సివిల్ నాగేశ్వరరావ్, పీఎం డి. శ్రీనివాస్, అధికారులు టీవీ రావ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోడ్ ఆఫ్ డిసిప్లీన్ మార్చాలి

గోదావరిఖని: కోడ్ ఆఫ్ డిసిప్లీన్‌ను మార్చిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని ఎస్‌జీఎ ల్‌బీకేఎస్ అధ్యక్షుడు సీహెచ్ అబ్బన్న, జి.రాములు, ఎస్ఐజీకేఎస్ అధ్యక్షుడు ఎంఏ గౌస్, వెల్తురు సదానందం, టీఎస్‌యూఎస్ అధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఐఎఫ్‌టీయూ నాయకులు ఐ.రాజేశం డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. వారసత్వ ఉద్యోగాలపై కార్మికవర్గానికి జరిగిన అన్యాయాన్ని మరిచిపోయి గెలవడమే ప్రధాన లక్ష్యంగా సంఘాలు ముందుకు సాగుతున్నాయన్నారు. కార్మికవర్గం గనులపైకి వచ్చే అవకాశవాద నాయకులను నిలదీయాలని వారు పిలుపునిచ్చారు. ఉద్యోగాలు కల్పించాలని కార్మికుల పిల్లలు సింగరేణి భవన్‌లో నిరసన తెలియజేయడానికి వస్తే అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదన్నారు.


26న జిల్లా జూడో జట్ల ఎంపిక


సుల్తానాబాద్(పెద్దపల్లి): జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26న పెద్దపల్లి జిల్లా జూడో జట్లను కరీంనగర్‌లో ఎంపిక చేయనున్నట్లు జిల్లా జూడో సంఘం అధ్యక్షకార్యదర్శులు మెంగాని రంజిత్ కుమార్, సిలివేరి మహేందర్‌లు తెలిపారు. అండర్–11 నుంచి అండర్–15 విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాజట్ల ఎంపికలో రాణించిన క్రీడాకారులను సెప్టెంబర్ ఒకటి నుంచి మూడో తేదీ వరకు సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఆసక్తి గల క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డులతో పోటీలకు హాజరుకావాలని, వివరాలకు 9949830494 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య

పెద్దపల్లిఅర్బన్: జిల్లాలోని అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఇద్దరు పిల్లలు ఉన్న జర్నలిస్టుల పిల్లల్లో ఒకరికి ఉచితంగా, మరొకరికి 50 శాతం ఫీజు మినహాయింపునివ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అన్ని పాఠశాలలకు ఉత్తర్వులను పంపించామని, నిబంధనలను పాటించని విద్యా సంస్థలపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు బుధవారం ప్రకటించారు. ఈ విద్యా సంవత్సరం నుంచేజీవో అమల్లోకి వస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి





జయ జానకి నాయక
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

నేనే రాజు నేనే మంత్రి
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సమావేశం

నూతన కార్యవర్గ నియామకం



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు

పెద్దపల్లిఅర్బన్: జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యవర్గ సమావేశం స్థానిక మండల రీసోర్స్ సెంటర్‌లో బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు హాజరయ్యారు. 2017–20 విద్యా సంవత్సరాలకు గాను పరీక్షల నిర్వహణ, ఫీజు, క్రీడల నిర్వహణ నిమిత్తం విద్యార్థుల నుంచి తీసుకోవాల్సిన ఫీజులపై చర్చించారు. అనంతరం పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. అన్ని పాఠశాలల విద్యార్థుల కచ్చితమైన సంఖ్యను ఈనెల 30లోగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించాలని ఆదేశించారు.

ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యవర్గ నియామకం

2017–18 విద్యా సంవత్సరానికి గానూ ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా పి. మనోహర్, సహాయ కార్యదర్శిగా బి.రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా సుదర్శనం, రాజయ్య, సతీష్, శేక్, రాంరెడ్డి, అన్నపూర్ణ, రాఘవులు, రాంబాబు, కమల, కేశవరెడ్డి, సుందర్‌రావు, హన్మంతు, లింగయ్య నియమితులయ్యారు.

కాంగ్రెస్ నాయకులపై దాడి అప్రజాస్వామికం



సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

పెద్దపల్లిటౌన్: టీఆర్‌ఎస్ ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని కూని చేయాలని చూస్తోందని, అధికార బలంతో దాడులకు దిగుతుందని, రాబోయే రోజుల్లో కేసీఆర్‌కు భంగపాటు తప్పదని యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు మంథని నర్సింగ్ అన్నారు. బుధవారం పెద్దపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయసేకరణను వాయిదా వేయాలని కోరిన కాంగ్రెస్ శ్రేణులపై ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నాయకులు దాడులు చేయడం, ఆపై మాజీ మంత్రి శ్రీధర్‌బాబు సహా నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేసే యత్నంలో కాంగ్రెస్ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. నాయకులు కడార్ల శ్రీనివాస్, సాగర్‌రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు, విడుదల

కాళేశ్వరం ప్రాజెక్టుపై అభిప్రాయ సేకరణ సందర్భంగా నెలకొన్న వివాదంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులను అరెస్టు చేసి పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీమంత్రి శ్రీధర్‌బాబు, జడ్పీటీసీలు ఊట్లరమ, యాటదివ్య, చొప్పరి సదానందంతోపాటు ఆపార్టీకి చెందిన నాయకులను పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించి స్థానిక సీఐ మహేశ్ వారినుంచి సొంత పూచికత్తుపై సాయంత్రం విడుదల చేశారు. పోలీస్‌స్టేషన్ లోపల ఉన్నవారిని విడిచిపెట్టేవరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. సుమారు మూడు గంటలపాటు పోలీస్‌స్టేషన్‌లోనే నాయకులు వారి ఆధీనంలో ఉన్నారు.

డెప్యూటీ తహసీల్దార్ల బదిలీలు

పెద్దపల్లిఅర్బన్: జిల్లాలోని పలు రెవెన్యూ కార్యాలయాల్లో పని చేస్తున్న డెప్యూటీ తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీనివాస్‌ను సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. సివిల్ సప్లయ్‌లో పని చేస్తున్న వినయ్‌కుమార్‌ను కమాన్‌పూర్ డెప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. కమాన్‌పూర్‌లో డీటీగా పనిచేస్తున్న రమేశ్‌ను పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయానికి బదిలీచేశారు.

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం

ధర్మారం: బంజేరుపల్లి పంచాయతీ పరిధి పెర్కపల్లికి చెందిన గోళ్ల గంగయ్యకు చెందిన పూరిల్లు మంగళవారం రాత్రి విద్యుదాఘాతంతో దగ్ధమైంది. గంగయ్యతోపాటు కుటుంబసభ్యులు రాత్రి పడుకున్న సమయంలో ఒకేసారి ఇంటిపై మంటలు లేచాయి. అప్రమత్తమైన కుటుంబసభ్యులు బయటకు వచ్చి చుట్టుప్రక్కల వారితో మంటలు ఆర్పారు. అప్పటికే పూర్తిగా వస్తువులన్నీ కాలిబూడిదయ్యాయి. బుధవారం ఉదయం ఆర్ఐ సమ్మయ్య, వీఆర్వో రమేశ్, టీఆర్‌ఎస్ నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు



సభ్యత్వం స్వీకరిస్తున్న ఉపాధ్యాయులు

ఎలిగేడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ సంఘమైన పీఆర్టీయూ సభ్యత్వ నమోదును బుధవారం చేపట్టారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 60మంది ఉపాధ్యాయులు సభ్యత్వాన్ని స్వీకరించారు. పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, బొల్లం ప్రవీణ్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేసి సాధించే ఘనత పీఆర్టీయూదేనన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ఎప్పటికప్పుడు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు స్వామిరెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.

మొక్కలు సంరక్షించాలి



మొక్క నాటుతున్న డీఎఫ్‌వో కృష్ణమాచారి

సుల్తానాబాద్ /ఎలిగేడు: నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని డీఎఫ్‌వో కృష్ణమాచారి అన్నారు. మండలంలోని కాట్నపల్లిలో అటవీ శాఖ అధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మొక్కలను నాటడమే కాకుండా వాటికి ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. కాట్నపల్లి నుంచి ఎలిగేడు వరకు 1600 మొక్కలను నాటుతున్నట్లు వివరించారు. ఎఫ్‌ఆర్‌వో జగదీశ్‌చందర్‌రెడ్డి, డిప్యూటి డీఆర్‌వో రఘువేందర్‌రావు, ఎఫ్‌బీవో హసన్‌ఖాన్, అఫ్జల్ అలీ, శ్రావణ్, రవి పాల్గొన్నారు.

టేకు మొక్కలు నాటాలి

ఎలిగేడు: హరితభారంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో రైతుల పంటపొలాల్లో పొలంగట్లపై టేకు మొక్కలు నాటించాలని ఈజీఎస్ ఏపీడీ కృష్ణ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో హరితహారంపై ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఏఈవోలతో సమావేశం నిర్వహించారు. వేగవంతంగా మొక్కలు నాటించి నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారి రాజవీరు, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఏవో డేవిడ్‌రాజు, ఏఈవోలు పద్మ, రమేశ్, అనిల్‌కుమార్, ఎంసీవో వంగ శ్రీధర్, టీఏ అఖిల పాల్గొన్నారు.

తలాక్‌పై తీర్పుతో సంబరాలు

పెద్దపల్లిరూరల్: ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వటంతో పెద్దపల్లిలోని ముస్లీం మహిళలు బుధవారం సంబరాలు చేసుకున్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహిళలు పరస్పరం మిఠాయిలు తినిపించుకొని అభినందనలు తెలుపుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె సదానందం మాట్లాడుతూ మూడుసార్లు తలాక్ చెప్పి విడాకులు ఇవ్వటం వల్ల ఎంతో మంది మహిళల జీవితాలు నాశనమయ్యాయని అన్నారు. నాయకులు ఎండీ. ఫహీం, అక్కెపల్లి క్రాంతికుమార్, కాసర్ల తిరుపతిరెడ్డి, పుట్ట రవి, శ్రీకాంత్, వంశీ, రాజేశం, స్వామి, మహేందర్, మోహన్, కృష్ణ పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఎస్‌జీఎఫ్ క్రీడలు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బాలురకు గురువారం ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో నర్సింగం తెలిపారు. హజరయ్యే విద్యార్థులకు పాఠశాలల హెచ్‌ఎంలు జనన ధృవీకరణ పత్రంతో పంపాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గం

ధర్మారం: ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కార్యవర్గాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా సాగంటి కొండయ్య, ఉపాధ్యక్షులుగా గందం మహిపాల్, ఎదుల్ల అంజయ్య, రెవెళ్లి తిరుపతి, కాంపెల్లి పోచయ్య, కార్యదర్శిగా తోడేటి చందుగౌడ్, దాడి రాజేశం, సంయుక్త కార్యదర్శిగా గంగాదర తిరుపతి, పాలగాని రాజమల్లు, ప్రచార కార్యదర్శిగా లక్ష్మణ్, రవి, కోశాధికారిగా వీరస్వామిలతోపాటు 10మంది కార్యవర్గ సభ్యులను నియమించినట్లు తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్ ఎస్సై బదిలీ

కాల్వశ్రీరాంపూర్: ఎస్సైల బదిలీల్లో భాగంగా కాల్వశ్రీరాంపూర్‌లో పనిచేస్తున్న ఉమాసాగర్ రామగుండం స్పెషల్ బ్రాంచికి బదిలీ కాగా, కాల్వశ్రీరాంపూర్‌కు పొత్కపల్లిలో పనిచేస్తున్న షేక్‌జానీపాషా రానున్నట్లు సమాచారం. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేయినట్లు తెలిసింది.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

సుల్తానాబాద్: మట్టి గణపతితో పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతామని నాయకులు తుమ్మ రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద మట్టి విగ్రహాల పంపిణీని ప్రారంభించారు. వాతావరణ కాలుష్యంతోపాటు నీటి కాలుష్యం అధికమవుతుండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పూసాలలోని ట్రినిటి డిగ్రీ కాలేజీలో మట్టి విగ్రహాలను తయారు చేసి రాజీవ్‌రహదారిపై ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారు చేసి సృజనాత్మకతను ప్రదర్శించారు. ట్రాన్స్‌కో ఏఈ వెంకట్‌నారాయణ, లయన్స్ క్లబ్ ప్రతినిదులు జూలూరి అశోక్, వైకుంఠం, సత్యనారాయణ, శ్రీవాణి విద్య సంస్థల అధినేత విజయ్‌కుమార్, ఎంపీటీసీ పల్లా సురేశ్, ఆకుల వెంకన్న, రవీందర్, రామకృష్ణ, ట్రినిటి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రాము పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజిద్దామని ప్రచారం

జూలపల్లి: మట్టి గణపతులనే పూజిద్దాం..పర్యవరణాన్ని కాపాడుదామని మీకోసం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కోడూరి మహేశ్ బుధవారం మండల కేంద్రంలో ప్రచారం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో జలవనరులు కలుషితమై పర్యావరణానికి నష్టం జరుగుతుందన్నారు. విగ్రహాలకు వేసే రంగులు సైతం అత్యంత ప్రమాదకరమన్నారు.

అక్రమ నిర్మాణాలను నిలిపేయాలి

ధర్మారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 476లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపేయాలని ఉపసర్పంచ్ సలాది చంద్రయ్య తహసీల్దార్ ప్రసాద్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

హాక్‌ఐ సేవలు వినియోగించుకోవాలి

సుల్తానాబాద్: విద్యార్థినిలు, మహిళలు రక్షణ కోసం హాక్‌ఐ సేవలు వినియోగించుకోవాలని సుల్తానాబాద్ ఎస్సై బి.రాజు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హాక్‌ఐ విధానం అండ్రాయిడ్ ఫోన్‌లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. నేరాల అదుపు, మహిళల భద్రత వినియోగించుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, పూరెల్ల సదానందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
గురువారం I ఆగస్టు I 24 I 2017
Portal Updates:
www.sakshieducation.com
→ GATE/GPAT/AP PGECET Admissions 2017-18 at APSCHE
→ NABARD: Officer in Grade A & B Online Exam (Main) Call Letter
→ 139 Trade & Technician Apprentices at ISRO Propulsion Complex
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
   1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
   3) కెల్విన్ 4) గెలీలియో
2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
   1) కెల్విన్ 2) సెల్సియస్
   3) ఫారన్‌హీట్ 4) జౌల్
3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
   1) 273k 2) 273.15k
   3) 275.15k 4) 270k
4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
   1) 4° 2) –4° 3) 40° 4) –40°
5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
   1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
   2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
   3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
   4) వాయువులు తేలికగా ఉంటాయి
6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
   1) 25°F 2) 45°F
   3) 60°F 4) 70°F
7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
   1) 25°F 2) 45°F
   3) 67°F 4) 77°F
8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
   1) –200°C 2) –273.15°C
   3) –373.15°C 4) –32°C
9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
   1) 110° 2) 88°
   3) 78° 4) 60°
10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
    1) –200°C నుంచి 1600°C
    2) –200°C నుంచి 1200°C
    3) –200°C నుంచి 800°C
    4) –0°C నుంచి 1200°C
11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
    1) పాదరస థర్మామీటర్
    2) ఆల్కహాల్ థర్మామీటర్
    3) రేడియేషన్ థర్మామీటర్
    4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్
12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
    1) 260°C 2) 100°C
    3) 360°C 4) 500°C
13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
    1) 50K 2) 60K
    3) 70K 4) 323K
14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
    1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
    2) ద్రవ థర్మామీటర్
    3) థర్మోపైల్ 4) పైవేవీకావు
15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
    1) ప్లాటినం థర్మామీటర్
    2) పైరోమీటర్
    3) వాయు థర్మామీటర్
    4) ఆవిరి పీడన థర్మామీటర్
16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
    ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
    బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
    సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, సి 4) ఎ, బి, సి
17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
    1) 37°F, 98.4°K, 310°C
    2) 37°F, 98.4°C, 98.4°K
    3) 37°C, 98.4°K, 310°F
    4) 37°C, 98.4°F, 310°K
18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
    1) కెలోరీ 2) జౌల్
    3) కిలోకెలరీ 4) కెల్విన్
19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
    1) విశిష్టోష్ణం
    2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
    4) ద్రవీభవన గుప్తోష్ణం
20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
    1) 18°F 2) 21°F
    3) 10°F 4) 15°F
21. కింది వాటిలో సరైంది ఏది?
    1) α : β : γ = 1 : 3 : 2
    2) α : β : γ = 3 : 2 : 1
    3) α : β : γ = 2 : 3 : 1
    4) α : β : γ = 1 : 2 : 3
22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
    1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
    3) మార్పు ఉండదు
    4) పైవేవీకాదు
23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
    1) ఇనుము 2) నీరు
    3) రాగి 4) పాదరసం
24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
    1) cal–gr 2) cal/°c
    3) cal/gr 4) పైవేవీకావు
25. కెలోరీ మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
    1) రాగి 2) ఇత్తడి
    3) అల్యూమినియం 4) జింక్
26. 1 Cal = ?
    1) 4186 J 2) 418.6 J
    3) 41.86 J 4) 4.186 J
27. 1 Joule = ?
    1) 0.28 Cal 2) 0.32Cal
    3) 0.24 Cal 4) 4.2 Cal
28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
    1) పైరోమీటర్ 2) థర్మామీటర్
    3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్
29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
    1) ఆల్కహాల్ 2) నీరు
    3) పాదరసం 4) నూనె
30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
    1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
    3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
    4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది
31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
    1) పీడనం 2) ఉష్ణోగ్రత
    3) సాంద్రత 4) 1, 3
32. మంచు ద్రవీభవన స్థానం..?
    1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
    2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
    3) ఎలాంటి మార్పు ఉండదు
    4) పైవేవీ కాదు
33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
    1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
    2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
    3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
    4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
    1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
    2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
    3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
    4) అధిక తేమ కలిగి ఉండటం
35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
    1) సముద్రమట్టం వద్ద
    2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
    4) ప్రెషర్ కుక్కర్‌లో
36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
    1) 1 2) 0
    3) అనంతం 4) –1
37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
    1) 5 నిమిషాల కంటే తక్కువ
    2) 5 నిమిషాల కంటే ఎక్కువ
    3) 5 నిమిషాలు 4) పైవేవీకావు
38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
    1) 40°C కంటే తక్కువ
    2) 40°C కంటే ఎక్కువ
    3) 40°C 4) చెప్పలేం
39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
    1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
    2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
    3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
    4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది
40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
    1) సమ ఘనపరిమాణ
    2) సమపీడన 3) సమోష్ణోగ్రత
    4) స్థిరోష్ణక
41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
    1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
    3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం
42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
    1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
    3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ
43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
    1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
    3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్
44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
    1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
    3) మార్పు చెందదు
    4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది
45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
    1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
    2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
    3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
    4) సులభంగా లభ్యమవుతుంది
46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
    1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
    2) అథమ శోషణం, అథమ పరావర్తనం
    3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
    4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం
47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
    1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
    3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
    4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది
48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
    1) ఘనీభవనం 2) నిక్షేపణం
    3) ఉత్పతనం 4) ద్రవీభవనం
49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
    1) పాదరసం 2) వెండి
    3) బెంజీన్ 4) ఇనుము
50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
    1) వెండి 2) చెక్క
    3) మానవుని శరీరం 4) వజ్రం
51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
    1) మన శరీరం చల్లగా ఉండటం
    2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
    3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
    4) పైవన్నీ
52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
    1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
    2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
    3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
    4) 1, 2
53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
    1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
    3) మార్పు చెందదు 4) చెప్పలేం
54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
    1) ఆల్కహాల్ 2) పాదరసం
    3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

	Person	Instrument	Profession
1)	R	Guitar	Professor
2)	S	Sitar	Doctor
3)	T	Trumpet	Author
4)	U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?



1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.
The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.
Mrs. Reena and her mother-in-law both are Lawyers
Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.

22) 1; Only I follows.

23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z



ఖనిలోని ఎస్‌సీఎంఎల్‌యూ కార్యాలయం

అంతర్గత వైరుధ్యం .. ఎన్నికలకు దూరం

అనివార్యంగా పోటీ చేయలేకపోతున్న పలు సంఘాలు

అంతర్గత వైరుధ్యాల కారణంగా సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కొన్ని కార్మిక సంఘాలు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోవాల్సి వచ్చింది. విభేదాల వల్ల కొన్ని యూనియన్లలో చీలికలు ఏర్పడ్డాయి. వేరు కుంపటిపెట్టుకున్న వాటిల్లో ఒక వర్గానికి మాత్రమే ఎన్నికల అధికారులు గుర్తింపు నివ్వడంతో.. మరో వర్గం పోటీకి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గోదావరిఖని:

ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్‌సీఎంఎల్‌యూ) కొనసాగుతోంది. గతంలో ఈ యూనియన్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.వెంకట్రావు వ్యవహరించారు. వెంకట్రావు 2016 ఆగస్టు 7న ఆ యూనియన్‌కు అధ్యక్షుడుగా ఉన్న జి.సంజీవరెడ్డిని, ప్రధాన కార్యదర్శి ఎస్.నర్సింహరెడ్డిని ఆ పదవుల నుంచి తొలగించారు. అలాగే ఆగస్టు 15న జరిగిన మరో సమావేశంలో ఇక నుంచి ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా కాకుండా స్వతంత్రంగా పనిచేస్తుందని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత 2016 ఆగస్టు 18న వెంకట్రావు ఎస్‌సీఎంఎల్‌యూను వీడి టీబీజీకేఎస్‌లో చేరారు. దీంతో ఎస్‌సీఎంఎల్ యూనియన్‌కు అధ్యక్షుడిగా పిచ్చేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా నాయిని మల్లేశ్‌ను ఎన్నుకున్నారు. కానీ ఈ కార్యవర్గం చెల్లదని ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా ఉన్న అసలైన యూనియన్ తమదేనని సంజీవరెడ్డి నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.నర్సింహారెడ్డి పేర్కొంటూ 2016 ఆగస్టు 21న జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమావేశంలో యూనియన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించిన ఐదుగురిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇలా సింగరేణిలో ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (రిజిస్టర్ నెంబర్: 2064) పేరుతో రెండు వర్గాలు పనిచేశాయి. ఇలా సాగుతున్న క్రమంలో ఈ నెల 21 సింగరేణి గుర్తింపు ఎన్నికల కోసం డిప్యూటీ సీఎల్‌సీ హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశానికి ఈ రెండు వర్గాలు హాజరయ్యాయి. కానీ ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా ఉంది తమ యూనియనే అని 1959 నుంచి పనిచేస్తున్నదని వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్‌కు పత్రాలు సమర్పించారు. సీఎల్‌సీ వాటిని పరిశీలించి ఈ నెల 22న వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి సంజీవరెడ్డి నాయకత్వంలో ఉన్న ఎస్‌సీఎంఎల్‌యూకే అవకాశం ఉందని, మిగతా వర్గానికి లేదని ఆయన తేల్చి చెపుతూ లేఖను పంపించారు.

పోటీలో చందన్న వర్గం..

ఇఫ్టూకు అనుబంధంగా ఉన్న గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (జీఎల్‌బీకేఎస్..రిజిస్టర్ నెంబర్: బీ–921)లోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. 2013లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాయల వర్గం, చంద్రన్న వర్గంగా విడిపోయింది. దీంతో దాని అనుబంధ సంఘం ఇఫ్టూలోనూ రెండు వర్గాలు ఏర్పడ్డాయి. కార్యాలయాల పంచాయతీ ఏర్పడగా.. రెండు వర్గాలు కోర్టును ఆశ్రయించాయి. కాగా ప్రస్తుత ఎన్నికల సమయంలో డిప్యూటీ సీఎల్‌సీ నుంచి చంద్రన్న వర్గానికి చెందిన జీఎల్‌బీకేఎస్ వర్గానికే లేఖలు అందాయి. దీంతో ఆ వర్గం నాయకులే సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మరో వర్గానికి ఎన్నికల్లో అనివార్యంగా పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. ఇలా పలు యూనియన్లు సింగరేణిలో కీలకంగా పనిచేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఏర్పడిన వైరుధ్యాల కారణంగా ఎన్నికల్లో పోటీకి దూరంగా పరిస్థితి నెలకొంది.

ఐఎన్‌టీయూసీని ఆదరించండి

యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్


మాట్లాడుతున్న బి.జనక్‌ప్రసాద్

గోదావరిఖని: సింగరేణిలో 6వ సారి జరుగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను ఆదరించి గెలిపించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్ కోరారు. బుధవారం ఆర్జీ–1 ఏరియా వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలు ప్రస్తుతం గుర్తింపు కార్మిక సంఘం అసమర్థతో అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యంగా మైనింగ్ స్టాఫ్, క్లరికల్, ఈపీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డ్స్, ట్రేడ్స్‌మెన్లు, పారామెడికల్ సంబంధిత కార్మికులకు క్యాడర్ స్కీం అమలు చేయించలేకపోయిందన్నారు. టీబీజీకేఎస్ అవగాహన లోపంతో పారామెడికల్ సిబ్బంది నష్టపోయారని తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి నాయకత్వంలో హక్కులు సాధించేందుకు రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. అనంతరం యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహారెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షులు బడికెల రాజలింగం, ఆర్జీ రీజియన్ ప్రధాన కార్యదర్శి పి.ధర్మపురి పాల్గొన్నారు.

ఒప్పందం కాకుంటే సమ్మెకు దిగుతాం

హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

శ్రీరాంపూర్: బొగ్గుగని కార్మికుల వేతనాల పెరుగుదల కోసం గురువారం ఢిల్లీలో జరిగే వేజ్‌బోర్డు చర్చల్లో ఒప్పందం జరుగకుంటే సమ్మె చేస్తామని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల రాంచీలో జరిగిన వేజ్‌బోర్డు చర్చల్లో ఒప్పందం జరిగినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారని అందులో పూర్తిగా తేలలేదన్నారు. గురువారం జరిగే చర్చలే ఎంతో ప్రధానమైనవన్నారు. ఇందులో వేతన పెరుగదల 21 శాతం తగ్గకుండా, స్పెషల్ అలవెన్సు 4 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా 12.5 శాతం అండర్ గ్రౌండ్ అలవెన్సును ఏమాత్రం తగ్గించినా ఊరుకోమన్నారు. అన్ని అలవెన్సుల్లో 21 శాతం పెరుగదల కనిపించాలని డిమాండ్ చేశారు. అలాగైతేనే ఒప్పందం చేసుకుంటామని లేకుంటే సమ్మెకు దిగుతామన్నారు. శ్రీరాంపూర్‌లో అధికారులు టీబీజీకేఎస్‌కు భయపడి పని చేస్తున్నారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలు పోవడానికి, గోల్డెన్‌హ్యాండ్ షేక్‌తో వేలాది మంది ఉద్యోగులను వదిలి వెళ్లడానికి, డిస్మిస్ కావడానికి ఏఐటీయూసీ యూనియన్ కారణం అన్నారు. ఆయూనియన్‌కు ఓటేస్తే ఓటు మురిగిపోతుందన్నారు. ఈ ఎన్నికలతో కార్మికుల జీవితాలు ముడిపడి ఉన్నాయన్నారు. ఈ సారి హెచ్ఎంఎస్‌ను ఆదరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ బ్రాంచీ సెక్రెటరీ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్, తిరుపతిగౌడ్, నాయకులు తిప్పారపు సారయ్య, కొండేటి శ్రీనివాస్, నర్సింగ్‌రావు, కాల్వ శ్రీనివాస్, అశోక్, మల్లయ్య, బానయ్యలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ -ఐఎన్‌టీయూసీ దోస్తీ?

26న హైదరాబాద్‌లో రెండు సంఘాల నేతల భేటీ

గోదావరిఖని/కోల్‌బెల్ట్(భూపాలపల్లి): సింగరేణిలో అక్టోబర్ 5వ తేదీన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కార్మిక సంఘాలు పొత్తులపై దృష్టి సారించాయి. ఈ ఎన్నికల్లో కీలక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కలిసి పోటీ చేసేందుకు అంతర్గతంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే పూర్తిస్థాయిలో ఒక అవగాహనకు వచ్చేందుకు ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఈ రెండు సంఘాలకు చెందిన నాయకులు భేటీ కానున్నట్లు సమాచారం. సింగరేణిలో 1998లో మొదటి సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించింది. రెండో సారి, నాల్గవ సారి కూడా ఏఐటీయూసీ గెలుపొందింది. ఐదో దఫా 2012లో జరిగిన ఎన్నికల్లో టీబీజీకేఎస్ విషయం సాధించగా.. ఈ సారి ఎలాగైన విజయం సాధించాలనే లక్ష్యంతో ఏఐటీయూసీ ముందుకు సాగుతున్నది. అందులో భాగంగానే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లు ఒకే గొడుగు కిందకు వచ్చేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

స్టార్ గుర్తుపై పోటీ..

ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న జి.సంజీవరెడ్డి జాతీయ స్థాయిలో కీలకంగా పనిచేస్తున్నారు. కార్మికు సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఇతర యూనియన్లను కలుపుకుని ముందుకు సాగుతున్నారు. ఈ తరుణంలో గతంలో సంజీవరెడ్డి సీపీఐకి చెందిన పార్లమెంట్ సభ్యుడు, ఏఐటీయూసీ జాతీయ నాయకులు గురుదాస్ దాస్‌గుప్తాతో ఐక్యంగా పనిచేసే విషయమై చర్చించినట్లు యూనియన్ శ్రేణులు చెబుతున్నాయి. దానికొనసాగింపుగా సింగరేణిలో కూడా ప్రస్తుత గుర్తింపు ఎన్నికల్లో ఈ రెండు కలిసి పోటీ చేస్తే మేలు జరుగుతుందనే అభిప్రాయానికి నాయకులు వచ్చినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లకు చెందిన ముఖ్య నాయకులు భేటీ కానున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో గెలిస్తే రెండు యూనియన్లు సగం సగం పదవులు తీసుకుంటారా ? లేక ఏఐటీయూసీకి 60 శాతం, ఐఎన్‌టీయూసీకి 40 శాతం పదవులు అప్పగిస్తారా? అనేది ఈ భేటీలో చర్చకు రానున్నట్లు తెలిసింది. అలాగే ఏఐటీయూసీకి చెందిన చుక్క (స్టార్) గుర్తుపై పోటీ చేయనుండగా....ఇందుకు ఐఎన్‌టీయూసీ నాయకత్వం కూడా సమ్మతించినట్లు సమాచారం. మొత్తంమీద సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కలిసి పోటీ చేయడం ఖాయమనే సంకేతాలు రెండు యూనియన్లలోని కిందిస్థాయి క్యాడర్‌కు చేరగా...వారు కూడా ఈ కలయికపై సానుకూలంగా ఉన్నట్లు తెలిసింది.

కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చాలి

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి


గని అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చకుండా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తే ఒప్పుకునేది లేదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లు, ఓసీపీలపై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరంచి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొగ్గు పరిశ్రమలో 2017 జూన్ 18, 19, 20 తేదీల్లో ఇచ్చిన సమ్మె నోటీసు సందర్భంగా చర్చ జరిగిన సమయంలో కేంద్ర ప్రభుత్వం, బొగ్గు పరిశ్రమల యాజమాన్యం రెండు నెలల్లో 10వ వేతన ఒప్పందం చేసుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. కానీ వేతన ఒప్పందంపై జరుగుతున్న చర్చల్లో కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ బోర్డు డైరెక్టర్లు జోక్యం చేసుకొని జీతాలు, అలవెన్స్‌లపై నిరంతరం ఒత్తిడి తీసుకురావడంతో ప్రతిష్టంభన ఏర్పడిందన్నారు. దీనిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా బుధవారం నిరసన తెలిపామన్నారు. వేతన ఒప్పందం ఆలస్యంపై కార్మికులలో పెరుగుతున్న అసహనం తీవ్ర పోరాటాలకు దారితీయక ముందే ఒప్పందం పూర్తి చేయాలని కోరారు. అనంతరం గనుల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, తోట నరహరిరావు, ఎ.మచ్చయ్య, కె.గంగారావు, కె.రాజ్‌కుమార్, వంగల రాములు, కె.సత్తయ్య, ఎ.మహేష్ పాల్గొన్నారు.

జగడం

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్/పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన అభిప్రాయసేకరణ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎవరికి వారు అభిప్రాయాలు చెప్పుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. మంథని ప్రాంతానికి చెందిన భూనిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి భూములను కోల్పోయిన వారికి న్యాయంగా రావాల్సిన పరిహారం అందలేదన్నారు. ఎక్కడిక్కడ ప్రజాభిప్రాయం సేకరించాల్సి ఉండగా పెద్దపల్లికి రమ్మని అభిప్రాయం సేకరించడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో సభలో ఉన్న వారంతా ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తంచేశారు.. శ్రీనివాస్ నుంచి మైక్ లాక్కున్నారు. అధికారులు స్పందించి చివరగా మాట్లాడే అవకాశామిస్తామని శ్రీనివాస్‌కు తెలపడంతో ఆయన నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశాడు. అప్పుడే మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అక్కడికి చేరుకోవడంతో కాంగ్రెస్, టీఆర్ ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఒకిరికి వ్యతిరేకంగా మరొకరు నినాదాలు చేసుకున్నారు. టీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్ బాబు కూర్చున్న వైపు దూసుకురావడంతో పోలీసులు అడ్డుకున్నారు. మళ్లీ శ్రీనివాస్ మాట్లాడే ప్రయత్నం చేయడంతో గొడవ మొదలైంది. కాంగ్రెస్, టీఆర్‌ఎస్ నాయకులు బాహాబాహికి దిగారు. ఇంతలో గుర్తుతెలియని వ్యక్తులు కుర్చీని విసరడంతో గొడవ తారాస్థాయికి చేరింది. ఒకరినొకరు కుర్చీలు విసురుకున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో డీసీపీ విజయేందర్‌రెడ్డి, ఏసీపీ సింధూశర్మ పోలీసు బలగాలతో అక్కడకు చేరుకుని లాఠీచార్జీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను లాక్కెళ్లి వ్యాన్‌లో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రాజెక్టు ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలపై తులా మనోహర్‌రావు, నారాయణ, కోట రవి ఇలా ఒక్కొక్కరుగా కేసీఆర్ ఆలోచనను కీర్తిస్తూ మాట్లాడారు.

మూడు కేసులు నమోదు..

కాంగ్రెస్, టీఆర్‌ఎస్ నాయకుల మధ్య జరిగిన వివాదంలో మూడు కేసులు నమోదు చేసినట్లు బసంత్‌నగర్ ఎస్సై విజయేందర్ తెలిపారు. ప్రాజెక్టు ఈఈ మల్లికార్జునప్రసాద్ ఫిర్యాదు మేరకు శ్రీధర్‌బాబు, హర్కర వేణుగోపాల్‌రావు, కొత్త శ్రీనివాస్, క్రాంతికుమార్, పోలు శివ, ఉప్పట్ల శ్రీనివాస్‌పై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. వీరంతా మరో 300 మందిని వెంటేసుకొని సీఎం డౌన్‌డౌన్ అంటూ ప్రజాభిప్రాయ సేకరణకు విఘాతం కల్పించారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వివరించారు. కాగా, కాల్వశ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో శశిభూషణ్‌కాచె, మాంకాళి స్వామి, చొప్పరి సదానందంలపై కేసులు నమోదు చేశామన్నారు. మంథని కాంగ్రెస్ నాయకుడు కొత్త శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తోపాటు మరికొందరు క్రాంతికుమార్, పోలు శివలను చితకబాదారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వివరించారు.

ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారు: ఎమ్మెల్యేలు దాసరి, పుట్ట

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అద్భుతమైన పథకాలు ప్రవేశపెడిగే తమకు భవిష్యత్తు ఉండదేమోనన్న భయంతో కాంగ్రెస్ నాయకులు అనాలోచిత చర్యలకు దిగుతున్నారని పెద్దపల్లి, మంథని ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు అన్నారు. ట్రినిటీ అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రాజెక్టు అడ్డుకోవాలనే కుట్రపూరిత నిర్ణయంతో వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురిచేసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారని పేర్కొన్నారు. సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, నాయకులు లంక సదయ్య, మర్కు లక్ష్మణ్, బాలాజీరావు, కొట్టె రవి తదితరులు పాల్గొన్నారు.

కోటి ఎకరాలకు సాగునీరు..



రాష్ట్రంలో కోటిఎకరాలకు సాగునీరందించి పంట దిగుబడులను పెంచాలన్నది సీఎం కేసీఆర్‌కల. అందుకే రైతాంగ సంక్షేమానికి ఎన్నికోట్లు ఖర్చయినా ప్రాజెక్టుల నిర్మాణాలకు పూనుకున్నాడు. రైతులు తమ ఆత్మీయబంధువుగా భావించే కేసీఆర్‌డౌన్‌డౌన్ అంటే కడుపుమండిన రైతులు తిరగబడ్డరు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాజెక్టులకు అడ్డుకుని రైతు వ్యతిరేకులుగా మారితే రాష్ట్రమంతా పెద్దపల్లి లాంటి పరిస్థితే ఎదురవుద్ది.

-బాల్క సుమన్, ఎంపీ

దేశానికే ఆదర్శం...



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం దేశానికే ఆదర్శంగా నిలవడం ఖాయం. ప్రాజెక్టుల నిర్మాణం పనులపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తుంటూ కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా ఆలోచిస్తున్నరు. గోదావరి జలాలను వృధాగ పోకుండా ప్రాజెక్టు ద్వార వచ్చే నీటిని రివర్స్‌పంపింగ్ ద్వార 13జిల్లాలకు లాభం చేకూరేలా సీఎం కేసీఆర్‌ప్రణాళికలు రూపొందిండం హర్షణీయమన్నారు.

- దాసరి మనోహర్‌రెడ్డి, పెద్దపల్లిఎమ్మెల్యే

ప్రచారం కోసమే అడ్డగింపు



రైతులు, ప్రజలంతా ప్రాజెక్టు నిర్మించాలని కోరుకుంటుంటే కాంగ్రెస్ నాయకులు ప్రాజెక్టు పనులకు అడ్డుపడి ఉచితప్రచారం పొందాలని ఆశిస్తున్నారు. నీళ్లు..నిధులు..నియామకాలు నినాదంతో సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ మార్చేందుకు సహకరించాలన్నారు. పత్రికల్లో ప్రచారం కావాలనుకుంటే మేం డబ్బులిచ్చి ప్రకటనలిప్పిస్తాం. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరందించే ప్రాజెక్టులను అడ్డుకోవద్దు.

-పుట్ట మధు, మంథని ఎమ్మెల్యే

రైతు రాజు అవుతాడు...



ప్రాజెక్టులను నిర్మించి రైతన్నలకు సాగునీరందిస్తే అధికదిగుబడులు పండిస్తారు. రైతును రాజును చేస్తానన్న సీఎం ఆమేరకే ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టులను జెట్‌స్పీడ్‌తో నిర్మిస్తున్నారు. గత సీజన్‌లో పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎస్సారెస్పీ కాలువల ద్వార ప్రత్యేక పర్యవేక్షణతో నీరందిస్తే రూ.650 కోట్ల విలువగల పంట పండింది. అదే కాంగ్రెస్ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులేంటో చెప్పాలన్నారు.

-ఈద శంకర్‌రెడ్డి, ఐడీసీ చైర్మన్

నిండుకుండలా ఎస్సారెస్పీ



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార వచ్చే నీటిని ఎస్సారెస్పీ కాలువల ద్వార మళ్లించేందుకు సీఎం కేసీఆర్‌చేపట్టిన పథకం అద్భుతం. ఈ పథకం పూర్తయితే శ్రీరాంసాగర్ కాలువ నిండుకుండలా ఉంటూ నిరంతరం నీటిని సరఫరా చేస్తుంది. ఇప్పటివరకు కాలువ చివరి భూములకు సాగునీరందని పరిస్థితులు ఇకపై ఉండవు. అందుకే ప్రాజెక్టు పనుల్లో మేమూ భాగస్వాములమవుతామంటూ రైతులు ముందుకొస్తున్నారు.

- భానుప్రసాదరావు, ఎమ్మెల్సీ

ఏకపక్ష నిర్ణయాలు సరికాదు..



ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు మంచి నిర్ణయమే. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడమే సరికాదు. ప్రజా, రైతు సంక్షేమం కోసం అనుసరించే విధానాలపై ప్రతిపక్ష పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. సమావేశంలో అభిప్రాయాలు చెప్పుకోవాలే కానీ జిందాబాద్, ముర్దాబాద్‌లు కావు. భూములిచ్చిన కుటుంబీకుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగమివ్వాలి.

-గుండ మల్లేశ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

బృహత్తర కార్యక్రమం..



రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు బృహత్తరమైంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే పంటలకు సాగునీటి ఇబ్బందులుండవు. ప్రాజెక్టును నిర్మించడం వల్ల పర్యావరణాన్ని ఎలాంటి ముప్పు ఉండదు. ఎప్పుడు నీళ్లతో కళకళలాడుతూ పచ్చగా ఉంటుంది.

- కృష్ణమూర్తి, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్

నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు..



నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని.. ప్రజాశక్తి ముందు ప్రభుత్వం దిగిరాక తప్పదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాజీ మంత్రి శ్రీధర్‌బాబు తదితర నాయకులను కలిసి సంఘీభావం ప్రకటించారు. ప్రజాస్వామికంగా ప్రాజెక్టుల నిర్మాణంలో ఉన్న సమస్యలు వివరించేందుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై టీఆర్‌ఎస్ నాయకులు ఎంపీ, ఎమ్మెల్యేల ప్రోత్సాహంతో దాడులు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం మొండివైఖరికి పోయి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదన్నారు. అరెస్టయిన వారికి శాప్ మాజీచైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలిసి సంఘీభావం ప్రకటించారు.

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణారావు

ఇబ్బందులు ఉండవు

ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 13 జిల్లాల్లోని అన్నదాతలకు సాగునీటి ఇబ్బందులు దూరమవుతాయి. గోదావరి జలాలను ఎస్సారెస్పీ కాలువల ద్వారా సరఫరా చేయాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం వల్ల ఆ పైప్‌లైన్ వచ్చే గ్రామాల్లోనూ తాగునీటి సమస్య తీరనుంది.

- రఘువీర్‌సింగ్, గ్రంథాలయ చైర్మన్

మట్టి విగ్రహాలే ప్రతిష్ఠించాలి



విగ్రహాలు పంపిణీ చేస్తున్న పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్

గోదావరిఖని(రామగుండం): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను నెలకొల్పి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ కోరారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలు నెలకొల్పడంతో జల, పర్యావరణ కాలుష్యం కాకుండా ఉంటుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల బారినపడే ప్రమాదం ఉందన్నారు. సుమారు 150 మందికి మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కె.రమేశ్‌చారి, పల్లెర్ల రమేష్‌గౌడ్, బాల రాజ్‌కుమార్, పైడిపెల్లి సాయికృష్ణ, దుబాసి అఖిల్, మంథెన శ్రీకాంత్, అడిచర్ల మహేందర్, నవీన్‌గౌడ్, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడే 'కేశోరాం' సమరం!




తోడేటి రవికుమార్ ముల్కల కొంరయ్య

పాలకుర్తి(రామగుండం): బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం పర్మినెంట్ కార్మికసంఘం ఎన్నికలు గురువారం జరుగనున్నాయి. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 5.30 గంటల నుంచి ప్రారంభం కానున్న పోలింగ్ మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగనున్నది. అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతామని ఎన్నికల అధికారి అంబాల పూర్ణచందర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బసంత్‌నగర్ పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.

పోటాపోటీ..: కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ నెలకొంది. మొత్తం 216 మంది పర్మినెంట్ కార్మికులు కలిగిన కర్మాగారంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు ప్రత్యక్ష బ్యాలెట్ పద్ధతిన జరుగుతున్న ఈఎన్నికలో రెండు పార్టీల నుంచి అభ్యర్థులు బరిలో నిలిచారు. బీజేపీ నాయకుడు కౌశిక హరినాథ్– తోడేటి రవికుమార్‌లు ఒక ప్యానల్, కాంట్రాక్ట్ కార్మికసంఘం అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మద్దతుతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బయ్యపు మనోహర్‌రెడ్డి– ముల్కల కొంరయ్యలు మరో ప్యానెల్‌గా పోటీ చేస్తున్నారు. రెండు ప్యానెల్‌లు మాత్రమే బరిలో నిలవడంతో పోటీ నువ్వా.. నేనా అన్నట్లు ఉంది.

ఎవరి ధీమా వారిదే..: ఎన్నికల బరిలో నిలిచిన ఇరువురు అభ్యర్థులు గెలుపుపై తమ ధీమా వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల కాలంలో యాజమాన్యం సహకారంతో కార్మికులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చామని, గ్రేడింగ్, ఇంక్రిమెంట్‌లతో పాటు మెరుగైన బోనస్‌ను ఇప్పించామని, కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందేలా ప్రత్యేక మెడికల్ పాలసీని అమలు చేశామని, కార్మికుల సంక్షేమం కోసం తాము చేసిన కృషియే తమను ఈఎన్నికలలో గెలిపిస్తుందనే ధీమాను మక్కాన్‌సింగ్ వర్గం కనబరుస్తోంది. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన పాలక వర్గం యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, యాజమాన్యంతో పోరాడే సత్తా తమ యూనియన్‌కే ఉందని, కర్మాగారంలోని రెండు యూనియన్లకు ఒకే ప్యానెల్ ప్రాతినిథ్యం వహిస్తే కార్మికులకు సరియైన న్యాయం జరదనే కార్మికుల నమ్మకమే తమను గెలిపిస్తుందని కౌశిక హరి వర్గం ధీమా వ్యక్తం చేస్తోంది.





కోల్‌సిటీ: గోదావరిఖనిలోని విద్యానగర్‌లో పందులు పరేషాన్‌చేస్తున్నాయి. నివాసాల సమీపంలో తిరుగుతున్న పందులతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతోనే నివాసాల సమీపంలోకి వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010201669

ప్రతీ మహిళా ప్రావీణ్యం సాధించాలి

- జీఎం విజయ్‌పాల్‌రెడ్డి
- సింగరేణి ప్రభావిత గ్రామాల్లో వృత్తి శిక్షణ తరగతులు

గోదావరిఖని: ప్రతీ మహిళ చదువుతోపాటు స్వయం ఉపాధికోసం ఏదో ఒకరంగంలో ప్రావీణ్యం సాధించాలని ఆర్జీ–1 సేవా అధ్యక్షురాలు శకుంతల సూచించారు. వృత్తి శిక్షణ తరగతులను జీఎం విజయ్‌పాల్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సింగరేణి పరిసర, ప్రభావిత గ్రామాలలో వృత్తి శిక్షణలు నెలకొల్పుతున్నామని తెలిపారు. గురువారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. జీఎం మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిఒక్కరూ ఫ్యాషన్స్‌తో కూడిన డిజైన్స్‌ను తీసుకునేందుకు ఖర్చుకు వెనుకాడడం లేదని ఇందులో ప్రధానంగా కుట్లు, అల్లికలు, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్స్ కోర్సులు నేర్చుకొని స్వయం ఉపాధి పొందేందుకు సింగరేణి యాజమాన్యం సహకారం అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో త్యాగరాజు, పర్సనల్ డీజీఎం బి.హనుమంతరావు, సేవా కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్ సీహెచ్ గంగాధర్, సేవాసమితి కో–ఆర్డినేటర్ మేడి తిరుపతి, కమ్యూనికేషన్ సెల్ కో–ఆర్డినేటర్ ఎరుకల సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



మగ్గంవర్క్స్‌ను ప్రారంభిస్తున్న అధ్యక్షురాలు శకుంతల

ఉచిత శిక్షణ.. ఉపాధి అవకాశాలు

- యువత సద్వినియోగం చేసుకోవాలి
- మేయర్ లక్ష్మీనారాయణ, మెప్మా పీడీ శాంసన్

కోల్‌సిటీ(రామగుండం): పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వివిధ సంస్థల సహకారంలో ఉచితంగా వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు రామగుండం నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ డి.జాన్‌శాంసన్ తెలిపారు. పదోతరగతి, ఇంటర్, బీఎస్సీ, బి–ఫార్మసీ అర్హతలున్న వారికి హెటెరోల్యాబ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మాన్యు ఫ్యాక్చరింగ్ అసిస్టెంట్ కోర్సుల్లో శిక్షణ, బి–ఫార్మసీ, ఎంఎస్సీ అర్హతలున్న వారికి క్వాలిటీ కంట్రోల్ కెమిస్ట్, క్వాలిటీ అస్యూరెన్స్ కెమిస్ట్, క్వాలిటీ కంట్రోల్ కెమిస్ట్రీ ఇన్ మైక్రోబయోటెరీలో శిక్షణ, బి–టెక్ ఎలక్ట్రికల్ అర్హతలున్న వారికి ఇండస్ట్రీయల్ ఎలక్ట్రీషియన్‌లో శిక్షణ, బి–టెక్ మెకానికల్ అర్హతలున్న వారికి మెకానికల్ అండ్ క్వాలిటీ టెక్నిషియన్‌లో శిక్షణ, బీకాం, ఎంకాం, ఎంబీఏ (హెచ్‌ఆర్, మార్కెటింగ్, ఫైనాన్స్) అర్హతలున్న వారికి మేనేజ్‌మెంట్ ట్రైనీలుగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తారని వివరించారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయసు ఉండాలన్నారు. ఐసీఐసీఐ అకాడమీ ఆఫ్ స్కిల్స్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇంటర్ నుండి డిగ్రీ అర్హతలున్న వారికి ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, ఎస్సెస్సీ ఆపైన విద్యార్హతలున్న వారికి సెల్లింగ్ స్కిల్స్ కోర్సులలో శిక్షణ పొందవచ్చని తెలిపారు. వయస్సు 18 నుంచి 25 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. దుర్గా సాఫ్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బి–టెక్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ, బీఎస్సీ కంప్యూటర్స్, ఎంఎస్సీ కంప్యూటర్స్, ఎంసీఏ విద్యార్హతలున్న వారికి కోర్స్ అండ్ అడ్వాన్స్‌డ్ జావా, టెస్టింగ్‌లో శిక్షణ ఇస్తారని వివరించారు. ఆసక్తి గల నిరుద్యోగులు ఈ నెల 28లోగా నగరపాలక సంస్థ కార్యాలయంలో, మెప్మా పెద్దపల్లి జిల్లా మిషన్ కో–ఆరినేటర్‌ను సంప్రదించాలని సూచించారు. వివరాలకు రామగుండం నగర పరిధిలోని 7013468745, 9701385455, పెద్దపల్లి నగర పంచాయతీ పరిధిలోని వారు 9701385451, 9705639226లో సంప్రదించాలని మెప్మా పీడీ డి.జాన్ శ్యాంసన్ తెలిపారు.

లోకల్ వాయిస్

కుక్కల బెడద నివారించాలి

కోల్‌సిటీ: గోదావరిఖనిలో ఏ ఏరియా చూసినా కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గుంపులు గుంపులుగా చేరి, దారి వెంట నడుచుకుంటూ వెళ్తున్న వారితోపాటు బైక్‌లపై ప్రయాణిస్తున్న వారిపై కుక్కలు దాడి చేస్తున్నాయి. రమేశ్‌నగర్, ఎల్బీనగర్, కళ్యాణ్‌నగర్‌లో ఇళ్లల్లోకి కుక్కలు చొచ్చుకొస్తున్నాయి. ప్రజలు భయంతో వణికిపోతున్నారు.



– పల్లెర్ల రమేశ్‌గౌడ్, కళ్యాణ్‌నగర్

పందులు తరలించాలి

కోల్‌సిటీ: గోదావరిఖని విద్యానగర్‌లో పందులు హల్‌చల్ చేస్తున్నాయి. వారం రోజులుగా పందులు ఇంటి ముందుకే వస్తున్నాయి. ప్రధానంగా విద్యానగర్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరి ప్రాంతాన్ని పందులు గుంపులుగా చేరి అపరిశుభ్రం చేస్తున్నాయి. రోగాలు వ్యాపించే ప్రమాదం ఉంది. నివాసాలకు దూరంగా పందులను తరలించాలి. మున్సిపల్ అధికారులు స్పందించాలి.



– వీరగోని రమేశ్, విద్యానగర్

న్యూస్ బాక్స్

పరిసరాల పరిశుభ్రంతోనే ఆరోగ్యం

యైటింక్లయిన్‌కాలనీ: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం వల్లే ఆరోగ్యంతో స్వేచ్ఛగా జీవించవచ్చని ఆర్జీ–2 జీఎం విజయబాబు అన్నారు. బుధవారం ఏరియాలోని అన్ని గనుల్లో స్వచ్ఛపక్వాడా నిర్వహించారు. అన్నిగనుల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. జీఎం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వీధులను పరిశుభ్రంగా ఉంచేందుకు తమవంతు పాత్ర పోషించాలన్నారు. అన్నిగనులు, డిపార్ట్‌మెంట్లు, వీధులను పరిశుభ్రంగా ఉంచేందుకు నిర్ణయించామన్నారు. ఎస్‌ఓటూ జీఎం రవీందర్, డీజీఎం పర్సనల్ ఎన్‌వీరావు, సివిల్‌డీజీఎం రామక్రిష్ణ, ఐఈడీ అధికారి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జీడీకే-2వ గనిపై స్వచ్ఛపక్వాడా

గోదావరిఖని: రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–2వ గనిపై బుధవారం స్వచ్ఛ పక్వాడా నిర్వహించారు. ఏజెంట్ సాంబయ్య పాల్గొని కార్మికులతో కలిసి గని ఆవరణలో పిచ్చిమొక్కలు, చెట్లను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులతో కలిసి 200 మొక్కలు నాటారు. మేనేజర్ గోసిక మల్లేశం, సంక్షేమాధికారి కిరణ్, నాయకులు లక్కాకుల లక్ష్మణ్, పెంచాల తిరుపతి, రావుల అనిల్, చెన్నమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి రూ.ఐదు వేలు విరాళం

కోల్‌సిటీ: గోదావరిఖని తిలక్‌నగర్‌లోని శ్రీధర్మశాస్త్ర నిత్యన్నదాన వేదిక ఆశ్రమానికి, బెంగళూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న స్థానిక విఠల్‌నగర్‌కు చెందిన అంబీర్ సతీష్, మల్లేశ్వరి దంపతులు రూ.5వేల ఆర్థికసాయాన్ని విరాళంగా ఇచ్చారు. వీరి కుమారుడు విస్తృత్ పుట్టినరోజు సందర్భంగా సతీష్ తల్లిదండ్రులు అంబీర్ మల్లయ్య, సరోజన చేతుల మీదుగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు.

మృతుడి కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థికసాయం

రామగుండం: పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ జూలపల్లి పర్శురాములు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బుధవారం మృతుడి కుటుంబానికి బాల్య మిత్ర బృందం రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కేపీ.శ్రీనివాస్‌రెడ్డి, మనోజ్‌కుమార్, ఆనంద్, రామస్వామి, మధు, ప్రసాద్ తదితరులున్నారు.

క్రీడామైదానంలో నాటిన మొక్కలపై ఫిర్యాదు

రామగుండం: అంతర్గాం మండలకేంద్రంలోని బర్మా, కాందిశీకుల సొసైటీకి చెందిన క్రీడా మైదానంలో మొక్కలు నాటడంపై కాందిశీకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం తహసీల్దార్ పుప్పాల హన్మంతరావుకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే కాందిశీకులకు చెందిన వందలాది ఎకరాల భూమి అన్యాక్రాంతమవుతున్న క్రమంలో తమ సొసైటీకి చెందిన క్రీడా మైదానాన్ని కూడా ప్రభుత్వ భూమిగా పరిగణించి మొక్కలు నాటడం సరికాదన్నారు. దీనిపై జిల్లా అధికారులకు సమాచారమిచ్చి భూమికి హద్దులను ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారి లో ఇండిబిల్లి రవీందర్, శోభన్‌బాబు తదితరులున్నారు.

పండగల నిర్వహణపై శాంతిసమావేశం

రామగుండం: రాబోయే వినాయకచవితి, బక్రీద్ పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రామగుండం ఎస్సై కట్ల రవీందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వివిధ వర్గాలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ పండుగలను సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. టీఆర్ఎస్ నాయకులు అహ్మద్‌బాబు, మహ్మద్‌ఉస్మాన్‌షరీఫ్, బద్రి రాజు,రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

తపాలా ఉద్యోగుల నిరసన

గోదావరిఖని: తపాలా ఉద్యోగులకు 7వ పేమెంట్‌లో అతి తక్కువ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను అమలు చేయాలని గోదావరిఖని కార్యాలయం ఎదుట బుధవారం ఉద్యోగులు నిరసన తెలిపారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎన్ఎఫ్‌పీఈ) అసిస్టెంట్ సెక్రటరీ టి.అర్జున్ మాట్లాడుతూ ఇంటి అద్దె బకాయి ఆలస్యంగా అతి తక్కువగా నిర్ణయించి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఇవ్వడం లేదని, గ్రామీణ తపాల ఉద్యోగులకు జీతం పెరుగుదలను అమలు చేయడం లేదని తెలిపారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని అన్ని సంస్థల ఉద్యోగుల మాదిరి ఐదు రోజుల పని దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.పోస్ట్ మాస్టర్ ఎండీ ఫజులూర్, ఎ.కొమురయ్య, జి.శంకరయ్య, ఎ.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



నేనేరాజు నేనే మంత్రి
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

లై
రాజేశ్(ఫోన్–244807)
11:00, 2:00, 6:00, 9:15.

ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
11:30, 2:30, 6:00, 9:00.

గౌతమ్‌నంద
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

వన్‌టౌన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ



రికార్డులు తనిఖీ చేస్తున్న ఏసీపీ అపూర్వరావు

కోల్‌సిటీ: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఏసీపీ అపూర్వరావు బుధవారం తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. విధి నిర్వహణలో చేపడుతున్న చర్యలు, నమోదు అవుతున్న క్రైం రికార్డు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగరంలో శాంతిభద్రతల విషయంలో చురుకుగా పని చేయాలని ఆదేశించారు. సీఐ జి.కృష్ణతోపాటు ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

టీఆర్‌వీకేఎస్ గెలుపుతోనే న్యాయం

- బీ–థర్మల్ విద్యుత్ కేంద్రం విస్తరణ
- టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

రామగుండం: విద్యుత్‌రంగ సంస్థల్లో రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం గెలుపుతోనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, రామగుండం బీ–థర్మల్ విద్యుత్ కేంద్రం విస్తరణకు బాటలు పడతాయని టీఆర్‌వీకేఎస్ రాష్ట్రఅధ్యక్షుడు కేవీ.జాన్సన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 8న జరిగే విద్యుత్ సంస్థల ఎన్నికల్లో తమ యూనియన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీఆర్‌వీకేఎస్‌కు దశ, దిశా నిర్దేశం అన్నీ సీఎం కేసీఆరే నన్నారు. టీఆర్‌వీకేఎస్ గుర్తింపు సంఘంగా గెలుపొందిన మరుక్షణమే కనీస వేతనాల అమలు, బీ–థర్మల్ విద్యుత్ కేంద్రం విస్తరణ, ఇటీవల నూతనంగా విలీనమైన కాంట్రాక్టు కార్మికులకు కూడా నూతన వేతన సవరణ వర్తింపజేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 1999–2004 మధ్య నియామకమైన కార్మికులకు ఈపీఎస్ నుంచి జీపీఎఫ్‌కు బదిలీ చేసి వారిని పెన్షన్‌స్కీం పరిధిలోకి తీసుకువస్తామన్నారు. ఇప్పటివరకు జెన్‌కో ఉద్యోగులకు రెండులక్షల పరిమితి వరకు మాత్రమే హెల్త్‌కార్డులు జారీ చేయగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అపరిమిత వైద్యసేవలు వినియోగించుకునేలా హెల్త్‌కార్డులు జారీ చేస్తామన్నారు. సమావేశంలో టీఆర్‌వీకేఎస్ ప్రతినిధులు కోడూరి ప్రకాశ్, రమేశ్, డోలి శ్రీనివాస్, రఘోత్తం పాల్గొన్నారు.

Zone Guide

బ్యాంకు ఖాతాను వేతన ఖాతాగా మార్చుకోండి



రామగుండం: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎస్‌బీఐ వేతనం లావాదేవీల చెల్లింపులకు ప్రత్యేక ఖాతాను అందిస్తోందని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు అనిల్ బాబు తెలిపారు. ఎస్‌జీఎస్‌పీ పేరుతో ప్రత్యేక ఖాతా ద్వారా బహుళ ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల వేతనం ఓవర్‌డ్రాఫ్టుగా పొందవచ్చని, వ్యక్తిగత రుణాలు పొందేందుకు ఆంక్షల సడలింపు, జీరో బ్యాలెన్స్‌తో ఏటీఎం ద్వారా నగదు పొందడం తదితర ఆర్థికపరమైన ప్రయోజనాలు సమకూరనున్నాయన్నారు.

తెలుగు యువత కార్పొరేషన్ అధ్యక్షుడిగా తిరుపతియాదవ్

గోదావరిఖని: తెలుగు యువత రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా మేకల తిరుపతియాదవ్‌ను నియమిస్తున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణారావు తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మట్టి వినాయకుల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్‌జీ–2 ఏరియా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను బుధవారం పంపిణీ చేశారు. సేవా అధ్యక్షురాలు సుచిత్రారాణి ఉచితంగా అందించారు. కార్యక్రమంలో సేవాసభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చూడాలి

కోల్‌సిటీ: నగరపాలకసంస్థ పరిధిలో జరిగే గణేశ్ నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గణేశ్ ఉత్సవ కమిటీ కోరింది. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యం లో బుధవారం బల్దియా అధికారులకు వినతిపత్రం అందించారు. గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు వెన్నం రాంచంద్రం మాట్లాడుతూ 25న గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించి, వచ్చేనెల 3న నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. గణేశ్ ఉత్సవాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కోరారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో లైటింగ్, నగరంలో పైపులైన్లకోసం తవ్విన గుంతలను పూడ్చాలన్నారు. రోడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, మెయిన్ చౌరస్తా నుంచి నిమజ్జనం చేసే స్థలం వరకు భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

దగా చేసిన వేజ్‌బోర్డు సంఘాలు

గోదావరిఖని: వేతన ఒప్పందంలో కాంట్రాక్టు కార్మికుల ఊసేలేకుండా మరోసారి వేజ్‌బోర్డులు దగా చేశాయని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్రకార్యదర్శి తోకల రమేశ్ ఆరోపించారు. వేజ్‌బోర్డులో నిర్ణయించిన వేతనాల విషయంపై మాట్లాడకుండా సంఘాలు వ్యవహరించాయన్నారు. 8, 9, 10వ వేతన ఒప్పందంలో కూడా జాతీయ కార్మికసంఘాలు ఇదే వైఖరిని అనుసరించాయని తెలిపారు. గత మూడేళ్లకుపైగా హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయకుండా కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకున్న సింగరేణి యాజమాన్యాన్ని కార్మికసంఘాలు అభినందించడం తగదన్నారు.

అరెస్టుపై కాంగ్రెస్ నాయకుల నిరసన

గోదావరిఖని: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ వద్ద శ్రీధర్‌బాబుతోపాటు ఇతర కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఖని నాయకులు నిరసనకు దిగారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బైఠాయించారు. కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కాల్వ లింగస్వామి మాట్లాడుతూ మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్‌కి చెందిన కార్యకర్తలపై టీఆర్ఎస్ నాయకుల దాడి చేయడం సరికాదన్నారు. నాయకులు ఎం.రవికుమార్, నాయిని ఓదెలు యాదవ్, కొప్పుల శంకర్, గడ్డం శేఖర్, కళ్యాణి సింహాచలం, యుగేంధర్, గడ్డం వెంకటేశ్వర్లు, పంజా శ్రీనివాస్, అరుణ్, భాస్కర్, గడ్డం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారపార్టీది హేయమైన చర్చ

నిబంధనల ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని రైతుల పక్షాన అడిగినందుకు మాజీ మంత్రి శ్రీధర్‌బాబుపై, ఇతర నాయకులపై టీఆర్ఎస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని మున్సిపల్ మాజీ చైర్మన్ బడికెల రాజలింగం, గుమ్మడి కుమారస్వామి, వంగల విజయ్‌మోహన్ పేర్కొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీలో...

యైటింక్లయిన్‌కాలనీ: మాజీ మంత్రి శ్రీధర్‌బాబును పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం యైటింక్లయిన్‌కాలనీ కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. పోతనకాలనీ



ఖని ప్రధాన చౌరస్తాలో బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు

వద్ద కోల్‌కారిడార్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. నాయకులు గుండేటి రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, జక్కుల దామోదర్‌రావు, పరకాల ప్రశాంత్‌గౌడ్, రమేశ్‌రెడ్డి, ఐరెడ్డి సంపత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, శివలింగం, రమేష్, రాములు, శిలారపు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో షాపుల బంద్..

శ్రీధర్‌బాబు అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం యైటింక్లయిన్‌కాలనీలో బంద్ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు చాట్ల సదానందం, శనిగరం తిరుపతి ఆధ్వర్యంలో షాపుల బంద్ చేయించారు. మాసుక్‌రబ్బాని, శేఖర్, రమేష్, పృధ్వీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



డాక్టర్ వనజా రాపోలు
అంశం : సామాజిక సేవ
సీనియర్ గైనకాలజిస్టు



రామగుండం: సేవా ధృక్పథం అలవర్చుకుంటేనే సమాజంలో మనుగడ ఉంటుందని గోదావరిఖని జెమిని నర్సింగ్ హోం సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ వనజా రాపోలు అన్నారు.

ప్రశ్న: ప్రభుత్వఆస్పత్రుల్లో వైద్యుల సేవలపై మీ అభిప్రాయం?

జవాబు: ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు అందించడం నేను మాత్రం అదృష్టంగా భావిస్తున్నా. ప్రయివేటు ఆస్పత్రిలో ఎన్ని మెరుగైన సేవలు అందించినా కమర్షియల్‌గా భావిస్తారు.

ప్రశ్న: పీహెచ్‌సీలో వైద్యసేవలు అందించేందుకు అవకాశం ఎలా వచ్చింది..?

జవాబు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాన మంత్రి మాతృ సురక్ష అభియాన్‌లో భాగంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వారికి ప్రభుత్వ ఆదేశాలు జారీ చేస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించాలన్నారు.

ప్రశ్న: శిబిరాల్లో వైద్య సేవలు అందించేందుకు వస్తారా..?

జవాబు: తప్పకుండా. వైద్యశిబిరాలు ఏర్పాటు చేసే మూడు రోజుల ముందుగా సమాచారం ఇవ్వాలి.

ప్రశ్న: మీ నర్సింగ్‌హోంలో నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారా?

జవాబు: గోదావరిఖని జెమిని నర్సింగ్ హోంలో వైద్య సేవలకు ఎంత తక్కువ ఫీజులు తీసుకుంటున్నామనేది అందరికీ తెలిసిందే. నిరుపేద కుటుంబాలైతే ఉచితంగా అందిస్తా.

యాజమాన్యం వాస్తవ లాభాలు ప్రకటించాలి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి యాజమాన్యం 2016–17 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో కార్మికుల వాటాగా 30శాతం చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు ఎల్.ప్రకాశ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆర్జీ–2 ఏరియాలోని అన్నిగనులపై ఆందోళన నిర్వహించారు. గతేడాది 60.03టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తే రూ.1036కోట్ల లాభాలు చూపించగా, ఈసారి 61.4మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తే రూ. 395.38కోట్లు లాభాలు చూపించి తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. జైపూర్ పవర్‌ప్లాంట్‌లో సుమారు రూ.250కోట్లు లాభాలు వచ్చాయని ప్రకటించారన్నారు. లాభాల వాటా ఇవ్వాల్సి వస్తుందని తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు. నాయకులు అన్నారావు, రాజరత్నం, శ్యాంసన్, వెంకట్రావ్, కోండ్ర సత్యనారాయణ, ప్రభాకర్, జగ్గారావు, వెంకటేశ్వర్లు, నసీముద్దీన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి గుంతలమయంగా మారుతోంది. భారీ వాహనాలతో రహదారి చెడిపోతుండడంతో రాత్రివేళ ప్రమాదాలు జరుగతున్నాయి. రహదారికి మరమ్మతులు చేపట్టాలి.

పడకేసిన పాలన

- నియోజకవర్గంలో 122 పంచాయతీలకు 36 మంది కార్యదర్శులు
- ఒక్కొక్కరికి నాలుగైదు గ్రామాలు
- న్యాయం చేయలేకపోతున్న వైనం



మంథని ఎంపీడీవో కార్యాలయం

మంథని: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల కొరతతో పంచాయతీల పాలన పడకేస్తుంది. మంథని నియోజకవర్గంలో 122 గ్రామపంచాయతీలకు ప్రస్తుతం కేవలం 35మంది పంచాయతీ కార్యదర్శులు మాత్రమే విధుల్లో ఉన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గ్రామస్థాయిలో అమలు కావాలంటే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల పాత్రే కీలకం. మండల పరిషత్‌ల పరిధిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులను ఆయా మండలాల్లోని గ్రామాల ఆధారంగా ఉన్న వారికి రెండు లేదా మూడు.. చిన్న చిన్న గ్రామాలైతే నాలుగు పంచాయతీలను కూడా కారదర్శులకు అప్పగించారు. దీంతో సదరు కార్యదర్శి ఏ పంచాయతీకి సరైన న్యాయం చేయలేకపోతున్నారు. పారిశుధ్యం మొదలు పన్నుల వసూళ్ల వరకు పంచాయతీ కార్యదర్శులే చూడాలి. అనేక గ్రామాల్లో పారిశుధ్యం లోపించడం, కనీసం విద్యుత్ దీపాలు వెలిగించే పరిస్థితి లేక గ్రామాలు అంధకారంలో ఉంటున్నాయి. గ్రామాల్లో పర్యవేక్షణ లేకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారింది. సర్పంచులు ప్రజలచేత ఎన్నుకోబడ్డవారు కావడంతో ఎవరిని నొప్పించే పరిస్థితి ఉండదు. దీంతో గ్రామాల్లో పరిపాలనా సమస్యలు తలెత్తుతున్నాయి. చాలా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం లేదు. సభల్లో చేసిన తీర్మాణాలు అమలు చేయాల్సి ఉంటుంది. గ్రామసభలే లేకుంటే అమలు ఎక్కడ ఉంటుంది. విద్యార్థులకు వివిధ రకాల సర్టిఫికెట్లు, ఏదైనా కేసుల్లో కోర్టు జమానత్‌కు అవసరమైన ఇంటి పన్ను ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలకు ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. వారికి కేటాయించిన గ్రామానికి వెళ్తే మరో గ్రామంలో అని, అక్కడి ఇక్కడికి అని ఇలా కార్యదర్శులు అంటుబాటులో ఉండటం లేదు. కొంత మంది కార్యదర్శులు ఇదే అదునుగా భావించి ఏ గ్రామానికి వెళ్లకుండా సొంత పనులకు ప్రాధాన్యత ఇస్తూ విధులకు డుమ్మా కొడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు సైతం తమకు నాలుగు ఐదు గ్రామాల బాధ్యతలు భారంగా భావిస్తున్నారు. కార్యదర్శుల కొరత సంవత్సరాల తరబడి ఉన్నా ప్రభుత్వం వాటిని పూరించలేకపోతుంది. పల్లెలకు పట్టుకొమ్మల్లాంటి పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీలో ప్రభుత్వం నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. 86 పంచాయతీ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నా పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

చర్యలు తీసుకుంటాం

ఒక్కో పంచాయతీ కార్యదర్శికి నాలుగు నుంచి ఐదు గ్రామాల బాధ్యతలు ఉన్నాయి. ఈక్రమంలో కార్యదర్శిపై పని ఒత్తిడి చాలా ఉంది. ముఖ్యమైన వాటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూస్తాం.

– వెంకటచైతన్య, ఎంపీడీవో, మంథని

న్యూస్ బాక్స్

అంగన్‌వాడీ సెంటర్లలో ప్రగతి నివేదికల అందజేత

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు ప్రొగ్రెస్ కార్డులను బుధవారం పంపిణీ చేశారు. కార్డులో చిన్నారుల పూర్తి వివరాలు పొందుపర్చినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అండాల్ తెలిపారు. కార్డును ప్రతీనెల సెంటర్‌కు తీసుకువచ్చి చిన్నారుల వివరాలను తీసుకోవాలని తల్లులకు సూచించారు. అంగన్‌వాడీ టీచర్ భాగ్య పాల్గొన్నారు.

టేకు కాండాలు పంపిణీ

కమాన్‌పూర్: హరితహారంలో పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో టేకు కాండాలను బుధవారం పంపిణీ చేశారు. టేకు కాండాలను రైతులు పొలాల గట్లపై నాటుకుంటే ప్రయోజనం ఉంటుందన్నారు. ఐకేపీ మహిళ సభ్యులు హరితహారంలో రైతులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అనంతరం పొలంగట్లపై అధికారులు టేకు కాండాలను నాటారు. ఎంపీడీవో రాజు, ఏవో ప్రమోద్‌కుమార్, ఏపీవో రమేశ్, ఏపీఎం శైలజశాంతి, టీపీ నాయక్. ఏఫ్‌ఏ కుమార్ పాల్గొన్నారు.

పహాణీ ప్యూరిఫికేషన్ గ్రామసభలు

మంథని(కాటారం): మండలంలోని మేడిపల్లి, పోతులవాయి గ్రామాల్లో బుధవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పహాణీ ప్యూరిఫికేషన్ గ్రామసభలు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా గ్రామంలోని భూముల వివరాలు, సాగు చేస్తున్న వారి వివరాలను సదరు వీఆర్వోలు సేకరించారు. ఆ వివరాల ఆధారంగా గ్రామసభ నిర్వహించి పలు సవరణలు చేశారు. తహసీల్దార్ శ్రీనివాసచార్య మాట్లాడుతూ గ్రామంలోని భూ వివరాలకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే సవరించడం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

'భూమి శిస్తును వసూలు చేయాలి'

మంథని(కాళేశ్వరం): రాష్ట్ర ప్రభుత్వం గత 20 ఏళ్లుగా భూమి శిస్తు వసూలు చేయడం లేదని ప్రస్తుతం భూముల లెక్కలు పక్కాగా చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నందున భూమిశిస్తును వసూలు చేసి నిరుపేద రైతుల భూములు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి గుడాల శ్రీనివాస్ కోరారు.

హరితహారం విజయవంతానికి కృషి చేయండి



మొక్క నాటుతున్న డీఏవో తిరుమల్‌ప్రసాద్

ముత్తారం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి, హరితహారం మండల కోఆర్డినేటర్ తిరుమల్‌ప్రసాద్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులతో హరితహారంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో మొక్కలు నాటడానికి నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. లక్ష్యం పూర్తి చేయడానికి మొక్కలు నాటి వదిలివేయకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనపై ఉందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. మొక్కలు నాటడానికి నిర్ధేశించిన లక్ష్యాన్ని ఎలా అధిగమించాలో అధికారులకు వివరించారు. అనంతరం ముత్తారం, లక్కారం గ్రామాల్లో రైతులకు టేకు మొక్కలు(స్టంప్స్)పంపిణీ చేశారు. పంటపొలాల వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్తె చంద్రమౌళి, ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసీల్దార్ ఇందారపు పుష్పలత, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏపీవో దయామణి పాల్గొన్నారు.

ప్రమాదకర కల్వర్టు పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని పిల్లిపల్లెకు వెళ్లేదారిలో నూతుల కుంట మూలమలుపు వద్ద ప్రమాదకంగా ఉన్న కల్వర్టును ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ముజాహిద్దీన్ బుధవారం పరిశీలించారు. ఈనెల 12న 'సాక్షి'లో 'ప్రమాదకరంగా మూలమలుపు' అనే కథనానికి స్పందించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు. ఏఈ వెంట సర్పంచ్ కొంతం సత్యనారాయణ ఉన్నారు.



కల్వర్టును పరిశీలిస్తున్న ఏఈ ముజాహిద్దీన్

లోకల్ వాయిస్

గ్రంథాలయం ఏర్పాటు చేయాలి



ముత్తారం మండలం ఓడేడ్‌లో ప్రభుత్వం గ్రంథాయాన్ని ఏర్పాటు చేయాలి. గ్రంథాలయం లేకపోవడంతో విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉండక ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి.

– భూపెల్లి రామకృష్ణ, ఓడేడ్

డబ్బులు చెల్లించాలి



ఉపాధిహామీలో పనిచేసిన కూలీలకు నాలుగు నెలల నుంచి కూలి డబ్బులు అందడం లేదు. దీంతో ఉపాధిహామీ కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. పనిచేసిన పది రోజుల్లోనే కూలి డబ్బులు చెల్లిస్తామని చెబుతున్న అధికారుల మాటలు ఆచరణకు నోచుకోవడంలేదు. ఉన్నతాధికారులు స్పందించి కూలీలకు డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

– ఎండీ రఫీ, ఓడేడ్



వెండితెర



నేనేరాజు నేనే మంత్రి
శ్రీనివాస(ఫోన్–241688)
లై
రాజేశ్(ఫోన్–244807)
ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
గౌతమ్‌నంద
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
లై
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

ప్రమాదకరంగా మోడువారిన వృక్షం



రామగిరి(సెంటినరీకాలనీ): రామగిరి మండలం సెంటినరీకాలనీ మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి ప్రక్కన మూల మలుపు వద్ద భారీ వృక్షం ఎండిపోయి ప్రమాదకరంగా మారింది. అసలే వర్షాకాలం కావడంతో గాలి వానకు ఎప్పుడు కూలిపోతుందోనని వాహనచోదకులు భయాందోళనలకు గురవుతున్నారు. వెంటనే దీనిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీధర్‌బాబు అరెస్ట్‌ను నిరసిస్తూ ఆందోళన

- **సీఎం దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు**

ముత్తారం: టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి శ్రీధర్‌బాబును పెద్దపల్లిలో పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని అడవిశ్రీరాంపూర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు బుధవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై పెద్దపల్లి సమీపంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో అధికార టీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకోవడంతో మాజీ మంత్రి శ్రీధర్‌బాబును పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని నాయకులు ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్న తాము ప్రజల కోసం న్యాయమైన పోరాటం చేస్తుంటే అధికారమదంతో ఉన్న టీఆర్ఎస్ పోలీసులతో భయభ్రాంతులకు గురిచేస్తూ అణిచివేయాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార పార్టీ ఇలాంటి కవ్వింపు చర్యలు మానుకోకపోతే ప్రజలే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని దుయ్యబట్టారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు బొల్నేని బుచ్చంరావు, జంగ మోహన్‌రెడ్డి, మెంగాని తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవేన సంపత్, నాయకులు తాటి పాముల శంకర్, గోవిందుల ఆనంద్, గాదం శ్రీనివాస్, కోల విజయ్, రామంచ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

కోరం లేక మండల సభ వాయిదా



హాజరైన అధికారులు

కమాన్‌పూర్: ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ఇనగంటి ప్రేమలత ఆధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో రాజు తెలిపారు. సమావేశానికి మండలస్థాయి అధికారులు హాజరైనా మెజారిటీ సభ్యులు హాజరు కాకపోవడంతో సభను వాయిదా వేశామన్నారు.

పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ ఆవిష్కరణ

ముత్తారం: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న పెన్షన్ విద్రోహదినం పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు బుధవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆసంఘం నాయకులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1న అమలులోకి వచ్చిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు నిర్వహించడంతోపాటు అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు లింగం శ్రీనివాస్, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి చేగొండి రాజ్‌కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అక్కపాక రాజమౌళి, రవికుమార్, టీసీపీఎస్ ఈఏ మండల అధ్యక్షుడు నాగరాజు, నాయకులు రాజిరెడ్డి, సతీశ్, విజయ్, రాజేశ్వర్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మొక్కజొన్న చేనుపై అడవి పందుల దాడి

ముత్తారం: కేశనపల్లి పంచాయతీ దరియాపూర్‌కు చెందిన రాపెల్లి రాజయ్యకు చెందిన మొక్కజొన్న చేనుపై మంగళవారం రాత్రి అడవిపందులు దాడి చేసి మొక్కలను ధ్వంసం చేశాయి. బాధితుడు రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం స్థానిక మోడల్ స్కూల్ సమీపంలోని త రెండు ఎకరాల భూమిలో మొక్కజొన్నను సాగు చేయగా ప్రతీరోజూ రాత్రి పంటకు కాపలాగా తను ఇక్కడే మంచె వేసుకుని ఉంటున్నానన్నారు. అయితే మంగళవారం రాత్రి ఒక్కసారిగా అడవి పందుల గుంపు వచ్చి పంటపై దాడిచేసి ధ్వంసం చేశాయని పేర్కొన్నారు. దీంతో సుమారు రూ.60వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, అటవీశాఖ సెక్షన్ అధికారి పద్మ, బీట్ అధికారి రామ్మూర్తిలు బుధవారం పంటను పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.

Zone Guide

నేడు ప్రజాచైతన్య ర్యాలీ

మంథని: పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మట్టి వినాయకులను పూజించాలనే నినాదంతో గురువారం మంథనిలో ప్రజాచైతన్య ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మంథని లయన్స్ క్లబ్ మిత్ర అధ్యక్షుడు మేడగోని వెంకటేశ్ తెలిపారు. పర్యావరణ ప్రియులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

మంథని: మంథని గాంధీచౌక్‌లో శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు విలాస్‌రావు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

31 నుంచి మంథని జోన్‌స్థాయి క్రీడలు

మంథని: పాఠశాల స్థాయి క్రీడల్లో భాగంగా ఈనెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు మంథని జోన్ స్థాయి క్రీడాపోటీలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు జోన్ చైర్మన్, మంథని ఎంఈవో లక్ష్మి, క్రీడాకార్యదర్శి రాజమల్లయ్య తెలిపారు. 14, 17ఏళ్ల లోపు బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.

కమాన్‌పూర్ మండల ప్రజాప్రతినిధులు

ఇనగంటి ప్రేమలత	ఎంపీపీ	9000400024
కొట్టె భూమయ్య	వైస్ ఎంపీపీ	9866534011
సంపత్‌యాదవ్	జెడ్పీటీసీ	9603135829
పీట్ల మంజూల	ఏఎంసీ చైర్మన్	9989118444
సత్యనారాయణ	సర్పంచ్(కమాన్‌పూర్)	9989049490
ఆకుల గట్టయ్య	సర్పంచ్(గుండారం)	9949308372
పులిపాక శారద	సర్పంచ్(రొంపికుంట)	9704226375
వైనాల అనిత	సర్పంచ్(జూలపల్లి)	9010226266
సాగి శ్రీధర్‌రావు	సర్పంచ్(నాగారం)	9848254437

ఇంటర్వ్యూ



ఉమాశంకర్
అంశం : ఆన్‌లైన్ పహాణీలు
తహసీల్దార్, రామగిరి



ప్రశ్న: రైతుల పహాణీలన్నీ ఆన్‌లైన్‌లో నమోదయ్యాయా?

జవాబు: దాదాపుగా అందరు రైతుల పహాణీలను ఆన్‌లైన్ చేశాం. ఇంకా ఎవరివైన మిగిలి ఉండి ఆన్‌లైన్‌లో రాకుంటే దరఖాస్తు చేసుకోవాలి. 24 గంటల్లో నమోదు చేస్తాం.

ప్రశ్న: పహాణీలు పూర్తయినా 1బీలో నమోదు కాలేదని రైతుల ఆరోపణ?

జవాబు: పహాణీలతోపాటు 1బీలో కూడా నమోదు చేస్తున్నాం. అన్ని ఆన్‌లైన్ పూర్తి చేస్తున్నాం. ఇంకా కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి. త్వరలోనే పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తాం.

ప్రశ్న: సమగ్ర సర్వే దరఖాస్తులను ఆన్‌లైన్ చేశారా?

జవాబు: నూతనంగా ఏర్పడిన రామగిరి మండలంలో కమాన్‌పూర్, ముత్తారం మండలాలకు చెందిన రైతులు ఉన్నారు. ఎక్కువ మంది ఉండడంతో సిబ్బంది కొరత మూలంగా కొంత ఆలస్యమవుతోంది.

ప్రశ్న: ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారు?

జవాబు: ఉన్న సిబ్బందితోనే ఎక్కువ గంటలు పని చేయిస్తున్నాం. త్వరలోనే పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో పెడ్తాం. రైతులకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం.

– రామగిరి(సెంటినరీకాలనీ)

ప్రయోజనం



మున్సిపాలిటీల్లో నమోదు

- ➡ నూతన దంపతులకు వెసులుబాటు
- ➡ అవగాహన లేక నమోదు కాని వివాహ రిజిస్ట్రేషన్‌లు



జగిత్యాల: వివాహ బంధాన్ని ప్రభుత్వపరంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలుంటాయి.వివాహం జరిగిన వెంటనే దంపతులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే చట్టపరమైన హక్కులు వర్తించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది. ప్రజలకు మున్సిపాలిటిల్లో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకుంటారని అవగాహన లేదు. పెళ్లి అయిన ప్రతి జంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూములు రిజిస్ట్రేషన్లు, ముటేషన్లు తదితర పనులపై బిజీగా ఉండటంతో నూతన దంపతులకు రోజుల తరబడి తిరగాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఈ ఇబ్బందులను గమనించి గతంలోనే మున్సిపాలిటీల్లోనూ వివాహ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అనుమతించింది. వివాహ నమోదు ప్రక్రియను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మున్సిపాలిటీలకు వివాహ నమోదు బాధ్యతలను అప్పగించింది. దీనిపై పెద్దగా ప్రచారం లేకపోవడంతో వివాహాల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన దంపతులే లేరు. కానీ బల్దియా పరిధిలోకి వచ్చిన వారు మాత్రమే దీనికి అర్హులు. మున్సిపాలిటీల్లో వివాహం అయిన సంవత్సరంలోపు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం ఉంటుంది. 21 రోజుల్లో దరఖాస్తులు చేసుకుంటే ఉచితంగానే ప్రక్రియ పూర్తి చేస్తారు. లేనిచో అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

కావాల్సిన ధ్రువపత్రాలు

- ఎసెస్సీ మెమో, ఆధార్‌కార్డు, దంపతుల పెళ్లిఫొటోలు, పెళ్లిపత్రిక, ముగ్గురు సాక్షులు కావాల్సి ఉంటుంది.
- ఎసెస్సీ మెమో, ఆధార్‌కార్డులపై గెజిటెడ్ అటాచ్డ్ చేయించాల్సి ఉంటుంది.

ప్రయోజనాలు

- రిజిస్ట్రేషన్ నమోదుతో చట్టపరమైన హక్కులు వర్తించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది.
- స్త్రీలకు వివాహ సంబంధమైన పూర్తి భద్రత ఏర్పడుతుంది.
- రిజిస్ట్రేషన్ చేయించుకుని ధ్రువపత్రాలు పొందిన భార్యభర్తలకే విదేశాలకు అనుమతిస్తారు.
- న్యాయసంబంధమైన విషయంలో వీటి ద్వారా స్త్రీలు తమకు రావాల్సిన ప్రయోజనాలు పొందవచ్చు.

మున్సిపాలిటీల్లో నమోదు చేసుకోవచ్చు



వివాహ రిజిస్ట్రేషన్ నమోదును మున్సిపాలిటీల్లోనూ చేయించుకోవచ్చు. కానీ బాల్దియా పరిధిలోకి వచ్చే దంపతులకు మాత్రమే. ప్రభుత్వం గతంలోనే అవకాశం కల్పించింది. కానీ ఎక్కువ శాతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే చేసుకుంటున్నారు. బల్దియాలో కూడ చేసుకోవచ్చు.

– సంపత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

ఓవైపు పంటను ఆశించిన పురుగులు.. మరోవైపు దిగుబడి దిగులు.. ఈ నేపథ్యంలో ఏ రైతైనా పంటను కాపాడు కోవడానికి సర్వశక్తులు ఒడ్డుతాడు. ఈక్రమంలో పురుగు మందుల పిచికారికి పూనుకుంటాడు. అయితే ఇక్కడే అసలు విషయాన్ని మరిచిపోతు న్నాడు రైతన్న. పురుగు మందులో ఉండే రసాయనాలను లెక్క చేయకుండా.. ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకుండా పంటలపై పిచికారి చేస్తున్నాడు. ఈ సమయంలో ఆ రసాయనాలను పీల్చు కొని అనారోగ్యం బారిన పడుతూ మృత్యువాత పడుతుండడం విచార కరం. ఈ నిర్లక్ష్యం కారణంగా మృతుడి కుటుంబసభ్యులు దిక్కు లేని వారవుతు న్నారు. పిచికారి చేస్తున్నప్పుడు కచ్చితంగా గ్లౌజ్‌లు, శరీరం కనబడకుండా దుస్తులు ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు. అన్నదాతలు తస్మాత్ జాగ్రత్త..



❝ జమ్మికుంట మండలం కోరపల్లి పరిధిలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన బౌతు యాదగిరి(41) ఆదివారం తన పత్తి చేనులో పురుగుల మందు పిచికారి చేశాడు. ఇంటికి వచ్చి నీళ్లు తాగాడు. కొంతసేపటికి వాంతులు చేసుకుని అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబసభ్యులు హుటాహుటిన ఆటోలో ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలో మరణించాడు. ❞

ప్రాణం తీస్తున్న పిచికారి

- ☛ పంటను కాపాడుకుందామని పురుగు మందు పిచికారి చేస్తున్న రైతులు
- ☛ కనీస జాగ్రత్త చర్యలు తీసుకోని వైనం
- ☛ ఉమ్మడి జిల్లాలో 30 రోజుల్లో నలుగురి మృత్యువాత

జగిత్యాలఅగ్రికల్చర్: వ్యవసాయ శాస్త్రవేత్తలు అధిక దిగుబడినిచ్చే రకాలను రూపొందిస్తుండగా.. పంటలపై ఆశించే చీడపీడల నుంచి రక్షణ పొందేందుకు రైతులు క్రిమిసంహారక మందులను వాడడం పరిపాటిగా మారింది. ఆయా పంటలకు జరిగే నష్టంలో దాదాపు 20–25 శాతం నష్టం చీడపీడల వల్లే కలుగుతున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పురుగు మందులు ఆయా పంటలపై పిచికారి చేయడంలో రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో అక్కడికక్కడే మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నెల వ్యవధిలో నలుగురు అన్నదాతలు చనిపోయారు.

అవసరమైతేనే పురుగు మందులు

రైతులకు పురుగు మందుల వాడకంపై పెద్దగా అవగాహన ఉండడం లేదు. గ్రామాల్లోని ఫర్టిలైజర్ డీలర్లు, పురుగు మందుల వ్యాపారులు చెప్పే మందులనే పిచికారి చేస్తున్నారు. ఒక్కో కంపెనీ తయారు చేసే మందు ప్రభావం ఒక్కో రకంగా ఉంటుంది. అది పిచికారి చేసే మనిషిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏ పురుగుకు ఏ మందు కొట్టాలో రైతులకే తెలియని పరిస్థితి నెలకొంది. మందును పంటలపై పిచికారి చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా రైతులకు తెలియడం లేదు. కొన్ని పిచికారి చేసే రసాయన మందులు ఘాటైన వాసన కలిగి ఉంటే, కొన్ని మందులు తేలికగా ఉంటాయి. రైతులు ఇవేమి పట్టించుకోకుండా, ఇష్టం వచ్చినట్లు మందును పిచికారి చేస్తూ ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు.



పిచికారి చేసేప్పుడు జాగ్రత్త

రసాయన మందు ప్రభావం పిచికారి చేసే వ్యక్తిపై లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. చాలామంది పిచికారి చేసేప్పుడు బీడీలు, సిగరెట్లు తాగడం, పాన్ పరాగ్, గుట్కా నమలడం వంటివి చేస్తుంటారు. భోజనం వేళ అయితే సబ్బుతో కడుక్కోకుండానే అన్నం తింటుంటారు. దీంతో మందు ప్రభావం మనకు తెలియకుండానే వివిధ రూపాల్లో మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. మనిషి నాడీ, శ్వాస వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీనికితోడు పిచికారి చేసేప్పుడు గాలి ఏ వైపు నుంచి వీస్తుందో గమనించక పిచికారి చేస్తుంటారు. పిచికారి చేసే మందు ముక్కు ద్వారా శరీరంలోకి వెళ్తుంది. దీంతో వాంతులు కావడం, తల తింపడం, శరీరమంతా చెమటలు పట్టడం జరుగుతుంది. రసాయన మందు పిచికారి చేసేప్పుడు తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు వేసుకోవాలి. పిచికారి చేసే స్ప్రేయర్‌కు లీకేజీలు లేకుండా చూసుకోవాలి. పిచికారి చేసే సమయంలో గాలి ప్రభావంతో కళ్లలో మందు పడకుండా కళ్లాద్దాలు కూడా పెట్టుకోవాలి. శరీరంపై రసాయన మందు పడకుండా లూజు దుస్తులు ధరించాలి. పిచికారి పూర్తయిన తర్వాత తలపైభాగం నుంచి స్నానం చేయాలి. పిచికారి చేసే వ్యక్తికి ఏమైనా గాయాలై ఉంటే, ఆ గాయాలు కనబడకుండా ప్లాస్టర్ వేసుకోవాలి. లేదంటే తొందరగా రసాయన ప్రభావం ఆ పుండ్లపై పడుతుంది. పిచికారి చేసిన సమయంలో అనారోగ్యం కలిగితే, వెంటనే సమీపంలోని వైద్యుడి వద్దకు తీసుకెళ్లాలి. వైద్యుడికి మందు ప్రభావం తెలిసేందుకు, పిచికారి చేసిన మందును కూడా డాక్టర్‌కు చూపించాలి.

పురుగు మందులు ఎప్పుడు వాడాలంటే..

చాలామంది రైతులకు పురుగు మందులు ఎప్పుడు పిచికారి చేయాలో తెలియడం లేదు. పంట పొలాల్లో ఏమాత్రం పురుగు కనిపించినా వెంటనే పురుగు మందులను పిచికారి చేయడం చాలామంది రైతులకు అలవాటుగా మారింది. దీనివల్ల రైతుకు శ్రమతోపాటు ఆర్థికంగా కూడా నష్టం కలుగుతుంది. ముందుగా మనం సాగు చేసిన పంటను ప్రతి రెండు, మూడు రోజులకోసారి పరిశీలించాలి. పంటకు ఏ పురుగు వల్ల ఎలాంటి నష్టం జరుగుతుందనే దానిపై అవగాహన కలిగి ఉండాలి. పంటలకు చీడపీడలు ఆశించినప్పుడు రైతులు తమకు తోచిన లేదా తోటి రైతులు చెప్పిన పురుగు మందులను వాడడం పరిపాటిగా మారింది. పురుగు మందులను పదేపదే వాడుతుండడంతో వాతావరణ కాలుష్యంతోపాటు తినే ఆహార పదార్థాలు పురుగు మందుల అవశేషాలతో కలుషితమవుతున్నాయన్న విషయం గ్రహించడం లేదు. రైతులు చీడపీడలు సోకిన మొక్కను వ్యవసాయాధికారికి లేదా వ్యవసాయ శాస్త్రవేత్తకు చూపించి, సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. కేవలం పత్తి పంటను రక్షించేందుకు ఇటీవల 10–15సార్లు వివిధ రకాల పురుగు మందులను అధిక మోతాదుల్లో విచక్షణారహితంగా వాడుతున్నారని ఓ సర్వేలో తేలింది.



జాగ్రత్తలు తీసుకోవడం లేదు



పురుగు మందులు పిచికారి చేసేప్పుడు రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఒక్కో మందు ప్రభావం ఒక్కో రకంగా ఘాటైన వాసన ఉంటుంది. ఆ మందులను పిచికారి చేసినప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణం మీదకు వచ్చే అవకాశం ఉంటుంది. పిచికారి చేసేవారు తప్పనిసరిగా గ్లౌజ్‌లు, శరీరం కనబడకుండా దుస్తులు ధరించాలి.

– డాక్టర్ మల్లారెడ్డి, సీనియర్ ప్రొఫెసర్, పొలాస

అవసరం మేరకే వాడాలి



అవసరం మేరకే పురుగు మందులు పిచికారి చేయాలి. చాలామంది రైతులు అవసరం ఉన్నా, లేకున్నా పురుగు మందులు పిచికారి చేయడం ఇటీవల బాగా పెరిగింది. ఏ పురుగైనా తీవ్ర నష్టం చేసినప్పుడు మాత్రమే పురుగు మందు పిచికారి చేయాలి. కాని చాలామంది డీలర్లు చెప్పారని అవసరానికి మించి మోతాదును పంటలపై పిచికారి చేస్తున్నారు. ఇది మానుకోవాలి.

– డాక్టర్ వెంకటయ్య, సీనియర్ శాస్త్రవేత్త, పొలాస



ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా పురస్కారం

ఈల.. భళా..

- ఈలపాటతో గుర్తింపు పొందిన నర్సయ్య
- తెలంగాణలో ఒకేఒక్కడు
- మూడు దశాబ్దాల క్రితమే ఈలరత్న బిరుదు
- నేడు హైదరాబాద్‌లో ఘన సత్కారం

❝ ‘ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు సినీ పరిశ్రమలో ఈలపాట రఘురామయ్య ప్రసిద్ధుడు. తెలంగాణలో అరుదైన ఈ కళను సొంతం చేసుకున్న ఒకేఒక్కడు గడ్డం నర్సయ్య’ ఇది మంత్రి కేటీఆర్ ప్రశంస. ❞

శ్రుతి సహిత సంగీతానికి లయబద్ధమైన సాహిత్యం తోడైతే పరవశించని మనసు, స్పందించని మనిషి ఉండడు అంటుంటారు. సంగీతానికి ఉన్న మహత్యం కూడా అదే. యాదృచ్ఛికంగా ప్రారంభమైన ఈల వేసే ప్రక్రియను, ఈలతో పాటలు ఆలపించడాన్ని తదేక దీక్షతో సాధన చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు గడ్డం నర్సయ్య. ఒక భాషలో ఆలపించే గీతం బహుశా ఆ భాష తెలిసినవాళ్లనే స్పందింపజేస్తుంది. అయితే భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల్లో సుప్రసిద్ధ గీతాలను తన ఈలతో ఆలపించి అన్ని వర్గాలవారిని అలరించారు. ఆయనను గురువారం హైదరాబాద్‌లో సినీ కల్చరల్ అకాడమీ, జంట నగరాల సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించనున్న సందర్భంగా కథనం.

సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల జిల్లాకేంద్రానికి చెందిన గడ్డం ఎలయ్య–వెంకవ్వ దంపతుల ఐదుగురి సంతానంలో పెద్దవాడు నర్సయ్య. వ్యవసాయ నేపథ్య కుటుంబంలో జన్మించినా.. పట్టభద్ర విద్యను అభ్యసించారు. అనంతరం జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే ఈలపాటను సాధన చేశాడు. ఆ కాలంలోనే సాంస్కృతిక కార్యక్రమాలపై అనురక్తితోపాటు తన ప్రతిభాప్రదర్శనతో అందరిలో భిన్నంగా కనిపించాలనే తాపత్రయం ఉండేది.

ప్రముఖుల ప్రశంసలు

- 1988 సెప్టెంబర్ 19న ఆకాశవాణిలో యువవాణి శీర్షికన నర్సయ్య ఈలపాటల కార్యక్రమాన్ని సుమారు 25 నిముషాలపాటు ప్రసారం చేశారు.
- 1992లో ఏపీ శాసనసభ స్పీకర్ శ్రీపాదరావు ప్రశంసలు అందుకున్నారు.
- డిసెంబర్ 27, 2011న ఈలతో జనగణమన గీతాన్ని ప్రముఖుల సమక్షంలో ఆలపించారు.
- తన ఈలపాటలతో ప్రత్యేకంగా రూపొందించిన వాయులీన స్వరాంజలి పేరుతో సీడీని హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

అవార్డులు.. రివార్డులు

- 1992లో సినీ గాయని, గాయకుల సంఘం సారథ్యంలో నిర్వహించిన రాజ్‌కపూర్ స్మారక పురస్కారం పొందారు.
- 1984 నవంబర్ 14 సీనియర్ నటి జమున సమక్షంలో నీ మది చల్లగా అనే సినీ గీతంతోపాటు ప్రజాదరణ పొందిన పలు గీతాలను ఈలతో ఆలపించి ప్రశంసలు అందుకున్నారు.
- 1985 సెప్టెంబర్‌లో అప్పటి జస్టిస్ అమరేశ్వరి చేతులమీదుగా ఈల కోకిల బిరుదును అందుకున్నారు.
- 1986 ఆగస్టు 24న ప్రసిద్ధ గాయని లతామంగేష్కర్ ఆలపించిన ఏ మేరీ వతన్‌కీ లోగోం అనే హిందీ గీతాన్ని ఈలతో ఆలపించారు. అప్పటి గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి చేతులమీదుగా ఈలరత్న బిరుదును అందుకున్నారు.
- 2005 ఆగస్టు 4న సిరిసిల్ల నాగుల మల్లయ్య స్మారక పురస్కారం స్వీకరించారు.
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా ప్రభుత్వం రూ.1,00,116 అందించి ఘనంగా సత్కరించింది.